ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన కలెక్టర్

విశాలాంధ్ర – తిరుపతి : జిల్లాకు సంబంధించి ఈవీఎంలను భద్రపరిచిన గోదాము వద్ద 24-7 నిరంతరం పటిష్టమైన నిఘా, భద్రత యధావిధిగా కొనసాగాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా.జి. లక్ష్మీ శ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం తిరుపతి జిల్లా రేణిగుంట విమానాశ్రయం సమీపంలోని సెంట్రల్ వేర్ హౌసింగ్ గోడౌన్ నందు భద్ర పరచబడిన ఈవీఎం గోదామును రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల సమక్షంలో గోదాములో భద్రపరిచిన ఈవీఎం యంత్రాలు బియులు, సియూలు, వివి ప్యాట్ లను, అక్కడి భద్రతా ఏర్పాట్లను, సిసి కెమెరాల ఏర్పాటును, జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలన చేశారు. బందోబస్తు 24-7 యధావిధిగా కొనసాగాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్డిసి మరియు ఈవిఎం గోడౌన్ ఇంఛార్జి కోదండ రామిరెడ్డి కలెక్టర్ కు వివరిస్తూ అడ్వాన్స్ టెస్టింగ్ ప్రొసీజర్ పూర్తి అయిందని తెలిపారు. అనంతరం కలెక్టర్ గారు ఇన్స్పెక్షన్ రిజిష్టర్ లో సంతకం చేశారు.ఈవీఎం యంత్రాలకు కల్పించిన భద్రత, తదితర ఏర్పాట్ల పట్ల రాజకీయ పార్టీల ప్రతినిధులు సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఈవిఎం గోడౌన్ ఇంఛార్జి మరియు ఎస్డిసి కోదండ రామిరెడ్డి, ఎన్నికల సెల్ అధికారులు పవన్, రాజకీయ పార్టీల ప్రతినిధులు టిడిపి మనోహరాచారి, వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ చంద్ర శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శుక్రవారం 16, ఫిబ్రవరి 2024 8పేజీలు

మల్లంగుంటలో ఫైనాన్సియర్ హత్య

-పాత కక్షల నేపథ్యంలోనే మర్డర్‌గా నిర్ధారణ

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : పాత కక్షల నేపథ్యంలో తిరుపతికి చెందిన ఫైనాన్సియర్ నిరంజన్(33) హత్యకు గురయ్యాడు.తిరుపతి రూరల్ సీఐ హమీమ్ అహ్మద్ తెలిపిన వివరాల మేరకు...తిరుపతి బైరాగిపట్టెడకు చెందిన నిరంజన్ మల్లంగుంటకు చెందిన తన స్నేహితులు సోము, మరి కొందరితో కలిసి గురువారం మల్లంగుంట శ్మశానం వద్ద మద్యం సేవించారు. మద్యం సేవించిన అనంతరం సోము కు నిరంజన్‌కు వాగ్వివాదం జరిగింది.ఈ నేపథ్యంలో సోము కత్తితో నిరంజన్‌పై దాడి చేశాడు.విచక్షణ రహితంగా సోమును నరికాడు.దీంతో నిరంజన్ అక్కడికి అక్కడే మృతి చెందాడు.స్నేహితుల మధ్య చిన్న వివాదం హత్య వరకు దారి తీయడంపై మల్లంగుంట ఉలిక్కిపడింది.స్థానికులు సమాచారంతో తిరుపతి రూరల్ సీఐ హమీమ్ అహ్మద్ సంఘటన స్థలానికి చేరుకున్నాడు.నిరంజన్ మృతదేహాన్ని పోస్టుమార్టం తిరుపతి రుయా మార్చురీకి తరలించారు.కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు సిఐ హమీమ్ అహ్మద్ తెలిపారు.నిందితుడు సోము పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

రేపటి సమ్మెను జయప్రదం చేయండి: ఏఐటీయూసీ

పారిశ్రామిక సమ్మె - గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని స్కూటర్ ర్యాలీ

విశాలాంధ్ర – తిరుపతి : పారిశ్రామిక సమ్మె గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలి అని అన్నీ కార్మిక సంఘాలు రైతు సంఘాల సమన్వయ సమితి ఇచ్చిన పిలుపును తిరుపతి నగరంలో జయప్రదం చేయాలి అని ఏఐటియుసి ఆధ్వర్యంలో పంచముఖ ఆంజనేయ స్వామి గుడి వద్ద నుండి స్కూటర్ ర్యాలీని ప్రారంభించడం జరిగింది.ఈ స్కూటర్ ర్యాలీని సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కే రాధాకృష్ణ లు జెండాను ఊపి ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి ఎన్ డి రవి అధ్యక్షత వహించడం జరిగింది.తిరుపతి పంచముఖ ఆంజనేయ స్వామి గుడి వద్ద నుండి చిన్న బజారు వీధి పాత మెటర్నిటీ హాస్పిటల్ భవాని నగర్ సర్కిల్ వివి మహల్ క్రాస్ పాత మున్సిపల్ కార్యాలయం నాలుగు కాళ్ల మండపం రైల్వే స్టేషన్ కర్నాల వీధి రాయల చెరువు రోడ్డు బైరాగి పట్టెడ మీదుగా సిపిఐ కార్యాలయం వద్ద ముగిసింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ముఖ్యంగా నరేంద్ర మోడీ లాభసాటిగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా అమ్మే ప్రయత్నం చేస్తున్నారు బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి లేబర్ కోడ్ లను తీసుకురావడం జరిగింది ఈ లేబర్ కోడ్ల వల్ల కార్మిక వర్గానికి తీవ్ర నష్టం జరుగుతుంది. పెట్టుబడి దారులకు లాభసాటిగా ఉండే ఈ కార్మిక చట్టాలు రద్దు చేయాలి అని దేశంలో ఉన్న కేంద్ర కార్మిక సంఘాలన్నీ ముక్తకంఠంతో పోరాటాలు జరుపుతున్నాయి అదే విధంగా ఉపాధి హామీ చట్టాన్ని పటిష్ట

2

మెయిన్ పేజీలలో......

రేపే జిఎస్ఎల్వి ఎఫ్14 రాకెట్ ప్రయోగం

సింహం దాడిలో యువకుడు మృతి

తిరుపతి ఎస్వీ జూపార్కులో ఘటన

ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులుగా వాలంటీర్లు

నిస్వార్థ సేవకులు వాలంటీర్లకు సలాం: ఎంపీ మద్దిల గురుమూర్తి

విద్యా వ్యవస్థకు పెద్ద పీట : నారాయణ స్వామి

11875 మంది వాలంటీర్ లకు పురస్కారాలు: జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీ శ

విశాలాంధ్ర – తిరుపతి : ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల ముంగిటకు చేరుస్తున్న వాలంటీర్లు నిజమైన ప్రజా సేవకులు అని రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ముంగిటకు తెచ్చి సుపరిపాలన అందిస్తోందని జిల్లా ఇంఛార్జి మంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం వరుసగా నాలుగో సంవత్సరం వాలంటీర్ లకు అభినందన కార్యక్రమాన్ని గౌ. ముఖ్యమంత్రి గుంటూరు జిల్లా ఫిరంగిపురం నుండి ప్రారంభించగా వర్చువల్ విధానంలో ప్రత్యక్ష ప్రసారం వీక్షించే విధంగా స్థానిక తిరుపతి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేయగా జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి, జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీ శ, స్థానిక ఎంపీ గురుమూర్తి సంబంధిత అధికారులతో కలిసి జిల్లాలోని వాలంటీర్ల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి ప్రసంగం అనంతరం ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ పేదవాడికి సేవ చేస్తే దేవుడికి చేసినట్లే అని నమ్మి ప్రజా సేవ చేయాలని తపిస్తున్న వ్యక్తి మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని తెలిపారు. ఎలాంటి అవినీతికి తావులేకుండా ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజల ముంగిటకు వాలంటీర్ వ్యవస్థ ఏర్పాటు ద్వారా చాలా చక్కగా అందుతున్నాయని అన్నారు. విద్యే అన్నింటికీ మూలం అని అన్నారు. కోటీశ్వరుడు వారి పిల్లలను ఇంగ్లీష్ మీడియం లో చదివించి మంచి విద్య అందించాలని చూస్తారో, అలాగే పేద ప్రజల పిల్లలకు కూడా ఇంగ్లీష్ మీడియం విద్య ప్రభుత్వ పాఠశాలలలో అమలుతో నాణ్యమైన విద్య అందిస్తూ వారు దేశ విదేశాల్లో రాణించేలా వారికి అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన తదితర పథకాల అమలుతో మంచి చేకూర్చడం జరుగుతోందని అన్నారు. అవినీతి మచ్చ లేకుండా ప్రజలకు సేవలను

2లో

శ్రీకాళహస్తి టీడీపీలో జోష్ -వైసీపీ నేతల చేరికతో

కార్యకర్తల్లో ఉత్సాహం -అధికార పార్టీలో అలజడి

విశాలాంధ్ర-తొట్టంబేడు : సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీలో కొత్త జోష్ వస్తోంది. వైసీపీకి చెందిన ముగ్గురు జడ్పీటీసీలు ఒకేసారి టీడీపీలో చేరడంతో కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది. త్వరలోనే మరింత మంది అధికార పార్టీకి చెందిన స్థానిక ప్రజాప్రతినిధులు టీడీపీలో చేరుతారని ప్రచారం జరుగుతోంది. ఈ రాజకీయ పరిణామాల మధ్య శ్రీకాళహస్తి వైసీపీలో అలజడి రేగుతోంది. జరుగుతున్న పరిణామాలు బట్టి చూస్తే ఎన్నికల కోడ్ వస్తే ఇక్కడ వైసీపీకి మరిన్ని గట్టి దెబ్బలు తప్పవని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.శ్రీకాళహస్తిలో అధికార వైసీపీ నేతలు స్థానిక సంస్థలు ఎన్నికలను ఏకపక్షం చేసుకున్న సంగతి తెలిసిందే. శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు, రేణిగుంట మండలాల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల బరిలో టీడీపీతో పాటు ఇతర పార్టీ అభ్యర్థులు ఉండకుండా వైసీపీ నేతలు సామ,దాన, దండోపాయాలు ఉపయోగించి ఏకగ్రీవం చేసుకున్నారు. టీడీపీ, జనసేన అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసినా వివిధ రకాల కారణాలు చూపి వాటిని తిరస్కరించారు. ఈ నాలుగు మండలాల్లో ఎన్నికల అధికారులు కూడా అధికారపార్టీకి కొమ్ము కాశారు. వైసీపీ నేతలు పక్కా ప్రణాళికతో స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీల ఉనికే లేకుండా చేశారు. అలాంటి చోట నేడు అధికార పార్టీ నియంతృత్వ పోకడలపై తిరుగుబాటు మొదలైంది. ఇందులో భాగంగానే శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు జడ్పీటీసీలు కాపిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, అర్చనాదేవి, తిరుమలయ్యతో పాటు తొట్టంబేడు మాజీ జడ్పీటీసీ పన్నీరుకాల్వ వెంకటాచలం, మరో వైసీపీ నేత హరినాయుడు మరికొంత మంది టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు సమక్షంలో బుధవారం తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అధికార పార్టీకి చెందిన ముగ్గురు జడ్పీటీసీలు, ఓ మాజీ జడ్పీటీసీ, ఓ మాజీ సర్పంచ్ ఎన్నికల వేళ పార్టీని వీడటం రాజకీయంగా సంచలనమే.
ఇప్పటికే శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు ఎస్సీవీనాయుడు, మరో మాజీ శాసనసభ్యులు సత్రవాడ మునిరామయ్య వైసీపీని వీడి టీడీపీలో చేరారు. వీరి రాక టీడీపీకి మరింత బలం చేకూర్చింది.

2లో

రేపటి సమ్మెను జయప్రదం చేయండి: ఏఐటీయూసీ

(మొదటి పేజీ తరువాయి) పరచాలని కేంద్ర బడ్జెట్లో నిధులు పెంచాలని ఉపాధి హామీ రోజువారీ కూలీ 600 రూపాయలు ఉండాలని పని దినాలు 200 చేయాలి అని అదేవిధంగా పట్టణ ప్రాంతాల్లో ఈ పథకాన్ని ప్రవేశ పెట్టాలని రైతాంగానికి పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలని ప్రధాని ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని దేశ రాజధాని ఢిల్లీ మహానగరంలో రైతాంగం మరోసారి పోరాటానికి సన్నద్ధమవుతున్నారు వారికి యావత్తు దేశ ప్రజానీకం పెద్ద ఎత్తున మద్దతు తెలపాలి అని ఈ సందర్భంగా వారు కోరారు. అలాగే రేపు జరుగుతున్న పారిశ్రామిక సమ్మె బాగా బందులో తిరుపతి ప్రజానీకం వ్యాపారస్తులు మేధావులు అందరూ మద్దతు గా నిలవాలని కోరారు . ఈ కార్యక్రమంలో సిపిఐ కేంద్ర కమిటీ సభ్యులు శివారెడ్డి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి సిపిఐ నగర కార్యదర్శి విశ్వనాథ ఏఐటియుసి జిల్లా ఆఫీస్ బేరర్స్ శ్రీరాములు సిహెచ్ శివకుమార్ ఎన్ శివ గోవిందస్వామి నగర నాయకులు శ్రీనివాసులు ఎల్ కె నాయుడు రైల్వే బాలా ప్రమీల రాము పద్మనాభ రెడ్డి బండి చలపతి కత్తి రవి రామకృష్ణ నవీన్ రవి రాము బైరాగి పెట్టెడ శ్రీనివాసులు మునిశేఖర్ మరియు ఏఐటీయూసీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. 100 స్కూటర్ల వరకు ఈ ర్యాలీలో పాల్గొన్నాయి మరియు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కార్యకర్తల్లో ఉత్సాహం -అధికార పార్టీలో అలజడి

(మొదటి పేజీ తరువాయి) ఇక ఈ నెలలోనే శ్రీకాళహస్తి నియోజకవర్గానికి చెందిన 32మంది సర్పంచులు టీడీపీ తీర్థం పుచ్చుకోవడానికి సిద్ధమయ్యారు. వీరితో పాటు కొంతమంది ఎంపీటీసీలు కూడా టీడీపీలో చేరనున్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం టీడీపీ ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పక్కా ప్రణాళికతో వైసీపీని దెబ్బ కొట్టాలని చూస్తున్నారు. ఇందులో భాగంగానే వైసీపీ ప్రజాప్రతినిధులను తమవైపు తిప్పుకుంటున్నారు. శ్రీకాళహస్తిలో అధికార పార్టీ నియంతృత్వ పోకడలు కూడా బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి కలిసి వస్తున్నాయి. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి శ్రీకాళహస్తిలో భావ ప్రకటన స్వేచ్ఛను పూర్తిగా హరించారు. ప్రశ్నించే ప్రతి వ్యక్తిపై అక్రమ కేసులు బనాయించడం... దాడులు చేయించడం పరిపాటిగా మారిపోయింది. ఇక భూకబ్జాల సంగతి అందరికీ తెలిసిందే. పేదలకు ఇచ్చిన ఇంటి స్థలాలను అధికార పార్టీకి చెందిన వారు దౌర్జన్యంగా ఆక్రమిస్తుంటే ఎవరూ ప్రశ్నించలేని పరిస్థితి. ఇలా చేస్తుండటంతో వైసీపీపై పేదలు రగలిపోతున్నారు. శ్రీకాళహస్తిలో ఎవరిని కదలించినా 'ఇంతటి అరాచక పాలన తాము ఎన్నడూ చూడలేదని... ఎన్నికలు వస్తే తమ సత్తా ఏమిటో చూపుతాం' అంటారు. దీనిని బట్టి శ్రీకాళహస్తిలో అధికార పార్టీకి ఎలా ప్రతికూల పవనాలు వీస్తున్నాయో అర్థమవుతుంది. శ్రీకాళహస్తిలో కీలక నేత తీరుపై అధికార పార్టీ వారే తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. తాము వైసీపీని వీడమని.. అయితే ఎన్నికల వేళ తమను గౌరవించని కీలక నేతకు ఎలా బుద్ధి చెప్పాలో తెలుసునని వారు బహిరంగంగా చెబుతున్నారు. 2019లో ఎన్నికల్లో వైసీపీని విజయానికి ఎంతో కృషి చేసిన నేతలకు గుర్తింపు ఇవ్వక పోవడంతో వారిలో చాలా మంది టీడీపీ వైపు మొగ్గు చూపుతున్నారు. అంతర్గత ప్రజాస్వామం లేని పార్టీలో ఇమడలేమని చాలా మంది అధికార పార్టీ నేతలు అంటున్నారు. వైసీపీలో చాలా మంది నటిస్తున్నారు. అది కీలక నేతకు కూడా తెలుసు. ఇలాంటి వారిని బుజ్జగించడానికి ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి. అయినా వారు ససేమిరా అంటున్నారు. ఇలాంటి అసమ్మతి నేతలు అందరూ టీడీపీ వైపు వెళ్లడానికి సిద్ధమయ్యారు. ఎన్నికల కోడ్ రాకనే పార్టీ మారితే తమను ఇబ్బందులకు గురి చేస్తారని... కోడ్ తరువాత మారుతామని కొందరు చెబుతున్నారు. ఏది ఏమైనా శ్రీకాళహస్తిలో అధికార పార్టీకి ప్రతికూల పవనాలు బలంగా వీస్తున్నాయి. ప్రజల నాడిని గుర్తించి టీడీపీ అడుగులు వేస్తే వారికి లబ్ది చేకూరుతుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఇదే సమయంలో టీడీపీలోని అసమ్మతి నేతలను కూడా సంతృప్త పరచాల్సిన బాధ్యత అధిష్టానం ఉంది. ఇదంతా స్థానిక నేతల విధానాలపై ఆధారపడి ఉంది. టీడీపీ నేతలు ఈ అవకాశం వినియోగించుకుంటారో...? లేక వదులుకుంటారో..? వేచి చూద్దాం.

ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులుగా వాలంటీర్లు

(మొదటి పేజీ తరువాయి)ధన్యవాదాలు అని అన్నారు. రాష్ట్రంలో నేడు 2,55,464 మంది సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర అవార్డులను అందుకుంటున్నారని వాలంటీర్ ల పని తీరుకు ఇది నిదర్శనంగా భావించి హితోధిక పారితోషకంగా ప్రతిభ కనపరచిన సేవా వజ్ర లకు రూ. 45 వేలు, సేవారత్నాలకు రూ.30 వేలు, సేవామిత్ర లకు రూ. 15 వేలు తో పాటు మెడల్, బ్యాడ్జ్, ప్రశంసా పత్రం, శాలువాతో సన్మానాలు చేస్తున్నారని, వాలంటీర్ లు మరింత సేవలందించేలా ఉండాలని ఆశిస్తున్నానని అన్నారు. జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీ శ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేస్తున్న వాలంటీర్లకు నేడు రాష్ట్ర ప్రభుత్వం సన్మానం చేయడం జరిగిందని, మన తిరుపతి జిల్లాలో సేవ వజ్ర 37 మందికి అలాగే ఎంపిక చేయబడిన టెస్టిమోనియల్స్ 48 మందికి, సేవ రత్న 216 మందికి, సేవ మిత్ర 11413 మందికి వెరసి మొత్తం 11666 మంది అభినందన పురస్కారాలు అందున్నాయని తెలిపారు. ఎంపీ మాట్లాడుతూ వాలంటీర్లు ప్రజలకు ఎంతో చేరువగా ఉంటూ వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తున్నారు అని అన్నారు. కోవిడ్, తుఫాన్ తదితర ప్రకృతి వైపరీత్యాల లో వాలంటీర్లు సేవలు వెల కట్టలేనివని, వారి సేవలను ప్రభుత్వం గుర్తించి సేవా వజ్ర, సేవా రత్న, సేవ మిత్ర లుగా సన్మానిస్తూ నగదు పురస్కారాలు అందించడం సంతోషం గా ఉందని తెలిపారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి చేపట్టిన గ్రామ వార్డు సచివాలయం వ్యవస్థ, వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజలకు మంచి పాలన అందుతోందని కొనియాడారు. జిల్లా గ్రామ వార్డు సచివాలయం అధికారిని వివరిస్తూ సేవ రత్న లుగా ఎంపికైన వాలంటీర్లు కు మరియు సేవా మిత్ర లుగా ఎంపైన వాలంటీర్లకు పురస్కారాలను మండల మరియు మున్సిపాలిటీ స్థానంలో గౌరవ ప్రజా ప్రతినిధుల ద్వార ఫిబ్రవరి 22వ తారీఖు వరకు ఎంపిక చేయబడ్డ రోజుల్లో అందజేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం వాలంటీర్లకు ఉప ముఖ్యమంత్రి తదితరులు శాలువా కప్పి, మెడల్, బ్యాడ్జి, ప్రశంసా పత్రాలను అందచేసి సన్మానం చేసారు. ఈ సన్మాన కార్యక్రమం లో జిల్లా గ్రామ వార్డు సచివాలయం అధికారిణి సుశీల దేవి, డిప్యూటీ సిఈఓ ఆదిశేషా రెడ్డి తదితర అధికారులు, వాలంటీర్ లు పాల్గొన్నారు.

ఆరోగ్యకరమైన జీవనశైలితో కోసమే తుడా పార్కుల ఏర్పాటు

నగరిలో వైఎస్సార్ తుడ పార్క్ ను ప్రారంభించిన మంత్రి ఆర్.కె.రోజా

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : నగరి నియోజకవర్గంలో ప్రజలకు ఆరోగ్యకరమైన జీవనశైలితో సంపూర్ణ ఆరోగ్యం అందించడం కోసమే తుడా పార్క్ లను ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాల, యువజన సర్వీసుల మరియు క్రీడాశాఖ మంత్రి ఆర్.కె.రోజా తెలిపారు నగరి పట్టణంలో 80 లక్షల రూపాయలతో ఏర్పాటుచేసిన వైఎస్సార్ తుడ పార్క్ ను రాష్ట్ర మంత్రి ఆర్.కె.రోజా గురువారం ప్రారంభించారు ఈ సందర్భంగా మంత్రి ఆర్.కె.రోజా మాట్లాడుతూ తుడా పరిధిలో నగరి నియోజకవర్గం ఉన్నందున తుడా నిధులతో పార్క్ లను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. యువత ప్రతిరోజూ వ్యాయామం చేసుకోవడం వలన ఆరోగ్యంగా వుంటారని అన్నారు పుత్తూరు, వడమాలపేటలలో ఇప్పటికే పార్కులను ప్రారంభించగా, ప్రస్తుతం నగరి లో ప్రారంభిస్తున్నామని చెప్పారు. మంత్రికి స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఘనస్వాగతం పలికారు నగరిలో ఇప్పటి వరకు ఎంతోమంది నాయకులు ఉన్నప్పటికీ ఇప్పటివరకు ఎవరూ చేయని విధంగా తుడా ఆధ్వర్యంలో పార్కులను ఏర్పాటు చేయడం పట్ల స్థానికులు కృతజ్ఞతలు వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, తుడా అధికారులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఏపీపీకి సన్మానం

విశాలాంధ్ర -తిరుపతి : వెంకటగిరి నియోజకవర్గం నందు వెంకటగిరి వాసి అయినటువంటి కె.జె ప్రకృతి కుమార్ అనేక సేవా కార్యక్రమాలు వెంకటగిరి నందు స్వామి వివేకానంద యువ సైన్యం ఆధ్వర్యంలో 777 కి పైగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారు ఆయనకు అరుదైన గౌరవం వెంకటగిరి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు నందు ఇంచార్జ్ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమితులయ్యారు ఆయనకు పిడబ్ల్యు ఫెడరేషన్ తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ సన్మానించడం జరిగింది ఆయన మాట్లాడుతూ పిడబ్ల్యు ఫెడరేషన్ దివ్యాంగు సోదరులందరికీ నాయొక్క సలహాలు సూచనలు ఇంకా అనేకమైన అంశాలు మీ అందరికీ అందుబాటులో ఉంటానని దివ్యాంగుల పట్ల అనేకమైన ప్రేమ భావాలు తనకు ఉన్నాయని మీ అందరితో నేను మమేకమై అమూల్యమైన అంశాలను మీకు తెలియపరుస్తూ మీ వెన్న అంటూ ఉంటానని దివ్యాంగులకు భరోసా ఇచ్చారు ఫెడరేషన్ లో మీరందరూ కలిసి గొప్ప సేవా కార్యక్రమాలు చేస్తున్నారని ప్రతి ఒక్క దివ్యంగుని అభినందించారు అంతేకాకుండా మీ చట్టాలను మీకు వివరిస్తూ మీకు ప్రత్యేకమైన మీ చట్టాలను ముద్రించి దివ్యంగుల సోదరులందరికీ అందిస్తానని తెలియజేస్తూ దివ్యాంగులందరినీ అభినందించారు ఈ కార్యక్రమం పిడబ్ల్యు ఫెడరేషన్ కోశాధికారి అయినటువంటి బి రాజా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జిల్లా అధ్యక్షులు మురళి గౌడ్ ,వెంకటగిరి అధ్యక్షులు గుర్రాల రమేష్, ఉపాధ్యక్షులు తుపాకుల మురళి, సెక్రటరీ మాధవ్ వీరభద్రయ్య మరియు హరి, శ్రీను, రజిని, సుబ్బయ్య సభ్యులందరూ పాల్గొన్నారు.

వాలంటీర్లకు 13.63 కోట్లు నగదు పురస్కారాలు: కలెక్టర్

విశాలాంధ్ర- చిత్తూరు: జిల్లాలో గ్రామ వార్డ్ సచివాలయంలో పనిచేస్తున్న వాలంటీర్లకు నాలుగో సంవత్సరం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నగదు ప్రోత్సాహాలను ప్రకటించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ష న్మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో సేవ వజ్ర కింద 32 మందికి 14 . 40 లక్షలు, సేవ రత్నం కింద 182 మందికి 54.60 లక్షలు ,సేవా మిత్ర క్రింద8629 మందికి1.29 కోట్లు, మొత్తం 8843 ముందుకి13.63 కోట్ల రూపాయలను వాలంటీర్ల ఖాతాకు జమ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈనెల 22వ తేది వరకు అన్ని మండల మున్సిపాలిటీ లో స్థానిక ప్రజా ప్రతినిధుల సమక్షంలో ఈ నగదు పుష్కారాల తోపాటు ప్రశంస పత్రాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. సేవ వజ్రకు 45000, సేవా రత్నకు 30000, సేవా మిత్రకు 15000 వేల రూపాయల చొప్పున అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు

శ్రీ అన్నపూర్ణాంబ సమేత కాశీవిశ్వేశ్వర స్వామి వారి

రథసప్తమి వేడుకలు

విశాలాంధ్ర-చౌడేపల్లి : మండలం లోని చారాల సమీపాన దొనబండ పైన వెలసి ఉన్న అన్నపూర్ణాంబ సమేత కాశీవిశ్వేశ్వర స్వామి వారి రథసప్తమి వేడుకలు లో భాగంగా గురువారం 15-02-2024 న రాత్రి స్వామివారి కళ్యాణం జరుగును. శుక్రవారం 16-02-2024 న ఉదయం 8 గంటలకు స్వామి వారికి పంచామృతాభిషేకం,అర్చన,మహ మంగళ హారతి,మధ్యాహ్నం 3 గంటలకు ఉట్లోత్సవం ,సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు అన్నదాన కార్యక్రమం ఉంటుంది. రాత్రి 9 గంటల పైన స్వామివారి రథోత్సవ ఊరేగింపు అంగరంగ వైభవంగా,భాజా భజంత్రి లతో స్వామివారు వృషభ వాహనం పై ఊరేగుతాదని,శనివారం 17-02-2024 ఉదయం 9 గంటలకు దోపోత్సవం ఉంటుందని నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి చారాల గ్రామానికి చెందిన వారు ఎక్కడ ఉన్ననూ ఖచ్చితంగా ఈ రథసప్తమి వేడుకలకు విచ్చేసి తమ మొక్కులు తీర్చుకొనుట ఆనాటి నుండి ఆనవాయితీగా వస్తుంది. ఈ కార్యక్రమాలు జరిగే మూడు రోజులు గ్రామం అంతా బంధువులతో కళకళలాడుతుంది. ఈ ఉట్లోత్సవాన్ని తిలకించడానికి ఆంధ్ర నుండే కాకుండా అటు కర్ణాటక,ఇటు తమిళనాడు నుండి భక్తులు అశేసంగా తరలివస్తారు.

మై ఫస్ట్ ఓట్ ఫర్ డెవలప్మెంట్

విశాలాంధ్ర - తిరుపతి : పాపనో తెలుసా వెంకటగిరి నియోజకవర్గం వైష్ణవి డిగ్రీ కళాశాల నంద మై ఫస్ట్ ఓట్ ఫర్ డెవలప్మెంట్ అనే కార్యక్రమం ఏర్పాటు చేసినలి -వారియర్స్ నియోజకవర్గ టీమ్ఈ విషయం గురించి కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క విద్యార్థి , యువత అందరూ ఓట్లు నమోదు చేసుకోవాలని అని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేసారు. విద్యార్థులు , యువత మరియు రాష్ట్రంలో ఎవరైనా ఓటు నమోదు చేసుకోకుంటే ఈ నెల 15 వ తేదీ లోపు చేసుకోవాలని తెలియజేసారు. అలాగే ఇప్పుడు ఉన్న ప్రతి కొత్తఓటరు మన రాష్ట్రంలో జరుగుతున్న విపత్కర పరిస్థుల నుండి బయటపడే దానికి మంచి వ్యక్తికి ఓటేసి గెలిపించాలని విన్నవించారు అలాగే మన రాష్ట్రంలో కంపెనీలు మరియు అభివృద్ధి సంక్షేమం జరగాలంటే మన దగ్గర ఉన్నటువంటి వజ్రాయుధం లాంటి ఓటును మంచి వ్యక్తి వేసి ప్రజా ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని విన్నవించారు కనుక ప్రతి ఒక్క ఓటరు మీ ఓటును తప్పక వినియోగించుకోవాలని కోరుకుంటూ మీ ఏపీ వారియర్స్ ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కె.వి.కె ప్రసాద్ నాయకులు హేమంత్, సుకుమార్,నాని,శివ తేజ, పద్మనాదం ,తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ శంఖారావం పూరించిన ఉద్యోగ ఉపాధ్యాయ పింఛనర్లు

ఉద్యోగులు 'సంఘ' టితమై డిమాండ్లను సాధిస్తాం-పలమనేరు జేపీసీ చైర్మన్ కె.ఆనందబాబు.

విశాలాంధ్ర -పలమనేరు :రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలు సాధించే వరకు ఆందోళన కొనసాగుతుందని డిమాండ్ల సాధనకు ఉద్యోగులు మరోసారి సంఘటితం కానున్నారని పలమనేరు జేఏసీ చైర్మన్ ఆనందబాబు అన్నారు. రాష్ట్ర జేఏసి పిలుపు మేరకు నిరసనలో భాగంగా స్థానిక ఎన్జీఓ హెూం వద్ద మధ్యాహ్న భోజన విరామ సమయంలో నెహ్రూ విగ్రహం ఎదురుగా జాతీయ రహదారి పై ధర్నా నిర్వహించారు. అనంతరం మీడియా ప్రతి నిధులతో ఆనందబాబు మాట్లాడుతూ ప్రభుత్వం 14 సార్లు చర్చలకు పిలిచినా కేవలం మాటలే తప్ప ఒక్క సమస్యను కూడా సంపూర్ణంగా పరిష్కరించలేదన్నారు. తాజాగా మంత్రుల బృందంతో జరిగిన సమావేశంలో కూడా మంత్రులు కొత్త వాయిదాలు కోరారే గాని పాత బకాయిల ప్రస్తావన లేకుండా మాట్లాడటం వల్ల ఉద్యోగులకు ఒరిగిందేమీ లేదన్నారు. రాష్ట్ర జేఏసీ ప్రకటించిన ఆందోళన కార్యక్రమాల్లో ఉద్యోగులందరూ ఉద్యమ స్ఫూర్తితో పాల్గొంటున్నారన్నారు. తాము ప్రభుత్వం వద్ద దాచుకున్న డబ్బులకు కూడా గ్యారెంటీ లేకుండా పోయిందని అన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇటువంటి పరిస్థితి తలెత్తలేదని పేర్కొన్నారు. ఉద్యోగులతో పాటు పెన్షనర్లను కూడా ప్రభుత్వం తీవ్రమైన మానసిక ఆవేదనకు గురిచేస్తోందన్నారు. మూడు దశాబ్దాల పాటు ప్రభుత్వ సేవలకు అంకితమైన ఉద్యోగి తన విశ్రాంత జీవితాన్ని ఆనందంగా గడిపే హక్కును ఈ ప్రభుత్వం కాలరాస్తోందన్నారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, ఎన్.ఎం ఆర్, రోజువారి పద్ధతిలో పనిచేస్తున్న మధ్యతరగతి వర్గానికి చెందిన ప్రతి ఉద్యోగికి ప్రభుత్వం వల్ల ఆర్థిక మరియు ఆర్థికేతర సమస్యలు పేరుకుపోయాయన్నారు. 12వ పీ ఆర్ సి కమీషన్ వేసినప్పటికీ నేటికీ ఏ మాత్రం ప్రగతి లేదన్నారు. 01.07.2023 నుండి 12వ పి ఆర్ సి అమలు కావలసి ఉందన్నారు. కానీ ఇప్పటివరకు పిఆర్సి కమిషన్ పూర్తిస్థాయిలో కార్యాచరణ పూనుకొక పోవడం విచారకరమన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు హెచ్చు స్థాయిలో పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే మధ్యంతర భృతి (ఐ.ఆర్) 30% ప్రకటించాలన్నారు. యు టి ఎఫ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి జి.వి రమణ మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ ప్రక్రియ నెలలు గడుస్తున్నా ఫలితం రావడం లేదన్నారు. ఉద్యోగులు తమ సొంత డబ్బును చందాగా కడుతూ పి.యఫ్, ఏపి జి యల్ ఐ రుణాలు, పాక్షిక ఉపసంహరణ దరఖాస్తు చేసుకున్నా, నెలల తరబడి పెండింగ్ లో ఉన్నాయని, సరెండర్ లీవ్ ఎన్కాష్మెంట్, మెడికల్ రీయంబర్స్మెంట్, వంటి అత్యవసర సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం సత్వరమే స్పందించి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యదర్శి వెంకట కృష్ణయ్య మాట్లాడుతూ 1 వ తేదీన పెన్షన్లు జమ చేయాల్సిన ప్రభుత్వం నెల పొడుగునా ఇచ్చే పద్ధతి శోచనీయమన్నారు. గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగుల రాష్ట్ర ఉపాధ్యక్షుడు హరి మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగుల రేషనలైజేషన్ ఉత్తర్వులు సహేతుకంగా లేవని, వాటిని ఉపసంహరించు కావాలన్నారు. ఆందోళనలో భాగంగా మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నియోజక వర్గంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో ఉద్యోగులు పెద్ద యెత్తున నల్ల బాడ్జీలు ధరించి విధులకు హాజరవుతున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ జేఏసీ నాయకులు లక్ష్మీపతి యాదవ్ శ్రీనివాసులు, రమణ, ప్రసన్న, జలంధర్, దాము, నరసింహులు, నారాయణ, పెద్ద ఎత్తున ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు పాల్గొన్నారు.

విజయానంద రెడ్డి గెలుపు కృషి చేయాలి

విశాలాంధ్ర -చిత్తూరు: చిత్తూరు వైసిపి అభ్యర్థి విజయానంద రెడ్డి గెలుపుకు కృషి చేయాలని మొదలియార్ సంఘం నేతలు పిలుపునిచ్చారు. చిత్తూరు వైసిపి అభ్యర్థి విజయానందరెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించేడమే ప్రధాన అంశంగా ఈ నెల 25 వ తేది నిర్వహింపబడు " ముదలియార్ సంఘ ఆత్మీయ సమావేశం " కార్యక్రమాన్ని ముదలియార్ కులస్థులందరూ ఐక్యమంత్యంతో దిగ్విజయం చేయాలని సంఘ ప్రధాన కార్యదర్శి సి యన్ రాజశేఖర్ ముదలియార్ పేర్కొన్నారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ముదలియార్ కులస్థులను బిసిలుగా గుర్తిస్తూ జీఓ ను విడుదల చేసి ముదలియార్ కులస్థులను ఆర్థికంగా , సామాజికంగా అభివృద్ధి బాటలో పయనించడానికి కారకుడయ్యాడు. అంతే కాకుండా ఓ వైపు ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన అన్ని సంక్షేమ పథకాలలోనూ ముదలియార్ కులస్థులు పెద్ద సంఖ్యలో సంక్షేమ ఫలాలు అందుకుంటుంటే మరో వైపు చిత్తూరులో విజయానందరెడ్డి ముదలియార్ కులస్థులకు అండగా నిలబడుతున్నారు. అందుకు కృతజ్ఞతా భావంతో విజయానందరెడ్డి న గెలుపుకు కృషి చేయాలని పిలుపునిస్తూ నిర్వహింపబడు ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప సి యన్ రాజశేఖర్ ముదలియార్, ఏజీ బాలాజీ, సహదేవన్, వాసుదేవన్, రాంగణేష్, తిరుకుమరన్, దొడ్డిపల్లి శివ, నవీన్ కుమార్, చిన్ని, ఉదయ్, కుట్టి, మాధవన్, మురుగేష్, పద్మనాభం, రామ్మూర్తి, ఏలుమలై, సుబ్ర మ ణ్యం, మేఘనాథం,ఇందు ఏకాంబరం, సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

జంగమ కులస్తులంతా ఒకతాటిపైకి రావాలి

విశాలాంధ్ర - తిరుపతి ప్రెస్ క్లబ్ : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జంగమ కులస్తులందరూ ఒక తాటిపైకి వచ్చి సముచిత ప్రాధాన్య హక్కులను సాధించుకోవడానికి ఐక్య పోరాటంకు సిద్ధం కావాలని జంగం దేవర్ల సంక్షేమ సంఘం తిరుపతి జిల్లా కన్వీనర్ బాల్జి విజ్ఞప్తి చేశారు. గురువారం తిరుపతి స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..జంగమ కులవృత్తిని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జంగమలకు ఆదరణ కరువైన ప్రస్తుత నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో ఉన్న జంగం కులస్తులను జాగృతి చేయడానికి రాష్ట్రవ్యాప్త పర్యటన చేయడానికి జంగం దేవర్ల సంక్షేమ సంఘం జిల్లాల కన్వీనర్ల నియామకమును చేపటా ట్టమన్నారు. చిత్తూరు జిల్లా కన్వీనర్ సాంబయ్యను నియమించామన్నారు. శ్రీశైలం, శ్రీకాళహస్తి దేవస్థానాల్లో జంగం కులస్తులకు సముచిత ప్రాధాన్యమిచ్చి పదవులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు బ్రహ్మజీ, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

తడ నూతన ఎస్సైగా పి నరసింహ రావు

విశాలాంధ్ర - తడ : తడ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా పి నరసింహరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. తడ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న జెపి శ్రీనివాసులు రెడ్డి తిరుపతి స్పెషల్ బ్రాంచ్ కు బదిలీ కావడంతో వెంకటగిరి ఎస్సైగా పనిచేస్తున్న పి నరసింహారావు తడ ఎస్సైగా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా తడ పోలీస్ స్టేషన్లో సంతకం చేసి బాధ్యతలను స్వీకరించారు ఎస్సై నరసింహారావు మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని మండలంలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతుంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని,తడ బజారు సెంటర్లో ట్రాఫిక్ పై ప్రత్యేక దృష్టి పెడుతామని జూదం,అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పోలీసు సిబ్బంది నూతన ఎస్సై కి శుభాకాంక్షలు తెలిపారు.

సర్వసభ్య సమావేశంలో

ఇళ్ల నిర్మాణాల శాఖపై అసంతృప్తి

విశాలాంధ్ర - చిత్తూరు : మండల పరిధిలోని ఇళ్ల నిర్మాణాల శాఖపై సర్పంచులు, ఎంపీటీసీలు అసంతృప్తి వ్యక్తం చేశారు. గురువారం ఎంపీపీ సుబ్రహ్మణ్యం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశం సందర్భంగా ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్న లబ్ధిదారులకు సిమెంటు, పెండింగ్ లో ఉన్న బిల్లులను సకాలంలో అందించడంలో సంబంధిత అధికారులు అలసత్వం వహిస్తున్నారని సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చారు. గతంలో ట్యాంకర్ల ద్వారా త్రాగునీరు సరఫరా బిల్లులు మూడు కోట్ల 70 లక్షల రూపాయల నిధులను బ్యాంకు ఖాతాల్లో జమతోందన్నారు. గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా మూడు కోట్ల 20 లక్షలు నిధులు మంజూరైన అన్నారు. దీంతో గ్రామాల్లో సిసి రోడ్లు, వీధి దీపాలు, డ్రైనేజీలు తదితర మౌలిక వసతులు కల్పించామన్నారు కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షుడు బాబు రెడ్డి, కో కన్వీనర్ చంద్రారెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షులు మురళి, మరియు సర్పంచులు ఆనందప్ప, సికిందర్, రాజగోపాల్, ఎంపీటీసీలు తజమ్ముల్, సౌమ్య కుందనందారెడ్డి , ఎంపీడీవో రాధాకృష్ణ , ఉప తహసిల్దార్ దిలీప్ కుమార్ అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి పార్టీకి అండగా బీసీలు

20 24 లో రాష్ట్రంలో అధికారం టిడిపిదే

నెల్లూరు టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ థామస్

విశాలాంధ్ర -కార్వేటినగరం:తెలుగుదేశం పార్టీ కి బీసీ లందరూ అండగా ఉంటారని జీడి నెల్లూరు టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ థామస్ అన్నారు. గురువారం హిందూ ముస్లిం కళ్యాణ మండపంలో బీసీ జయహో సమావేశానికి మేళం రవి యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ థామస్ మాట్లాడుతూ ఇటీవల జీడి నెల్లూరులో రా కదలిరా సభ ను విజయవంతం చేసినందుకు టిడిపి కుటుంబ సభ్యులకు కార్యకర్తలకు నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. 20 24 లో జరిగే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో అఖండ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని చంద్రబాబు నాయుడు సీఎం కావడం తథ్యమని పేర్కొన్నారు. టిడిపి పార్టీ బీసీల కోసం స్వర్గీయ ఎన్టీఆర్ 24% రిజర్వేషన్ తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్కు దక్కుతుందని, చంద్రబాబు నాయుడు బీసీలకు కార్పొరేషన్ కల్పించి రాష్ట్రవ్యాప్తంగా 36 వేల కోట్లు అందించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం టిడిపి బీసీ నాయకుల పై 1000 మంది పైన అక్రమ కేసులు పెట్టి ఇబ్బంది పెట్టారని వివరించారు. అయినప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా బీసీ లందరూ టిడిపి పార్టీ వైపే ఉన్నారని పేర్కొన్నారు. జిల్లాలో బీసీలను వేధించి భూములు కూడా లాక్కొని అక్రమ కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. జీడి నెల్లూరు ను అభివృద్ధి చేయడానికి తాను రావడం జరిగిందని నియోజకవర్గంలో పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగులకు ఉద్యోగులు కల్పించడమే తన ధ్యేయమన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి నారాయణస్వామి ఇంటికి వెళ్లడం ఖాయమన్నారు. జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు షణ్ముగం రెడ్డి మాట్లాడుతూ బీసీ లందరూ గత ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి ఓట్లు వేసి మోసపోయారని, 20 24 లో జరిగే ఎన్నికల్లో బీసీలందరూ ఐక్యమత్యంగా ఉండి డాక్టర్ తామసున్ గెలిపించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. చీప్లిక్కలు తాగి జిల్లావ్యాప్తంగా 10,000 మంది పైగా అనారోగ్యానికి గురైనరని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం కార్వేటి నగరానికి చెందిన డాక్టర్ థామస్ చేసిన సేవలు గురించి శంకర్ ఓ పాట పాడి అందరినీ ఆకట్టుకున్నారు. ప్రజలకు సేవ చేయడానికి డాక్టర్ థామస్ రాజకీయాల్లో రావడం జరిగిందన్నారు. డాక్టర్ థామస్ మీద ఏదో కేసులు ఉన్నాయని భయపెట్టే భయపడే వ్యక్తి కాదన్నారు. అదేవిధంగా రాష్ట్ర పరిశీలకులు రవి ప్రకాష్ మాట్లాడుతూ ప్రపంచం మెచ్చిన ఏకైక వ్యక్తి నారా చంద్రబాబునాయుడు అని పేర్కొన్నారు. రాష్ట్ర సీఎం జగన్మోహన్ రెడ్డి అవినీతి అక్రమ కేసులు పెట్టే సృష్టికర్త అని పేర్కొన్నారు ర్యాలీలో డాక్టర్ థామస్ పై పూల వర్షం గురువారం కార్వేటి నగరం శ్రీ స్వామి వేణుగోపాల స్వామి ఆర్చి నుండి ర్యాలీలో టిడిపి ఇంచార్జ్ జీడీ నెల్లూరు డాక్టర్ థామస్ పై కార్యకర్తలు అభిమానులు పూల వర్షం కురిపించారు. అలాగే కార్యకర్తలు పెద్ద ఎత్తున బాణసంచాలు పేల్చి స్వాగతం పలికారు. ఓటర్లకు అభివాదం చేశారు. డాక్టర్ థామస్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. పలువురు నాయకులు జిల్లా బీసీ యాదవ సంఘం అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్, మీడియా కోఆర్డినేటర్ ఎన్ఆర్ఐ కిషన్ చంద్ యాదవ్, జీడి నెల్లూరు బీసీల అధ్యక్షులు రవి యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రాయ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, టిడిపి నాయకులు వాసుదేవ రెడ్డి, పవన్ కుమార్, జయచంద్ర, కేశవులు శెట్టి, దాసరి గణేష్, బీగాల రమేష్, జనార్ధన్ రాజు, రాధాకృష్ణ యాదవ్, తంబయ్య, మోహన్, వేలాయుధం, సోమశేఖర్ యాదవ్, సందాని, త్యాగరాజు, జగన్నాథం, హేమంత్ కుమార్ రెడ్డి, సుబ్రమణ్యం యాదవ్, నౌషాద్, మునికృష్ణ, ధనంజయరాజు, మురళి, హేమాద్రి, ధనగిరి, ఆరు మండలాలకు చెందిన టిడిపి అధ్యక్షులు మండల బీసీ సెల్ అధ్యక్షులు టిడిపి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఫోటో పురవీధుల్లో ర్యాలీలో పాల్గొన్న డాక్టర్ థామస్ అభిమానులు. 2 సమావేశంలో ప్రసంగిస్తున్న డాక్టర్ థామస్.

టమోటా యాజమాన్యం పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-చౌడేపల్లి : మండల కేంద్రం చౌడేపల్లి దొరబావి తోట కేంద్రం నందు ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో టమోటా రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యానవన శాఖ అధికారి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రైతులు టమాట సాగుపై యాజమాన్య పద్ధతులు కచ్చితంగా పాటించినప్పుడే మంచి దిగుబడి సాధ్యమవుతుందన్నారు. ఐఐ హెచ్ ఆర్ బెంగళూరు వ్యవసాయ శాస్త్రజ్ఞులు వెంకటరమణప్ప, శ్రీధర్ మాట్లాడుతూ టమాటాకు ఆశించే తెగుళ్లు నివారణ రసాయన మందులు సేంద్రియ ఎరువులు తదితర విషయాలపై రైతులకు అవగాహన కల్పించారు రసాయన ఎరువుల వాడకాలను మోతాదులను వివిధ రకాలు ప్రదర్శించే కంపెనీల స్టాల్స్ రైతులను ఆకట్టుకున్నాయి. వందలాది రైతులు అవగాహన సదస్సుకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో చౌడేపల్లి ఉద్యానవన శాఖ అధికారిని సంతోషి కుమారి,పుంగనూరు అధికారులు వరప్రసాద్, వీకోట అధికారిని లక్ష్మీ ప్రసన్న, నియోజకవర్గ రైతులు పాల్గొన్నారు.

నేడు రథసప్తమి

ఒకేరోజు ఏడు వాహనాలపై శ్రీ మలయప్ప దర్శనం

రథసప్తమికి సర్వం సిద్ధం

విశాలాంధ్ర - తిరుపతి : తిరుమల శ్రీవారి ఆలయంలో ఫిబ్రవరి 16న శుక్రవారం రథసప్తమి పర్వదినం నిర్వహణకు సర్వం సిద్ధమైంది. ఒకరోజు బ్రహ్మోత్సవంగా పిలవబడే ఈ ఉత్సవంలో శ్రీ మల్లయప్ప స్వామి వారు ఒకే రోజు ఏడు వాహనాలపై నాలుగు మాడవీధులలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిస్తారు.శ్రీవారి ఆలయంతోపాటు అన్నప్రసాదం, నిఘా మరియు భద్రత, ఇంజినీరింగ్, ఉద్యానవన తదితర విభాగాలు ఏర్పాట్లు పూర్తి చేశాయి. సప్త వాహనాలపై స్వామివారి వైభవాన్ని తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేయనుండడంతో అందుకు తగ్గట్టు టీటీడీ ఏర్పాట్లు చేపట్టింది.శ్రీవారి ఆలయంలో తెల్లవారుజామున కైంకర్యాలు పూర్తయిన తరువాత ఉదయం 4.30 గంటలకు శ్రీమలయప్ప స్వామివారు ఆలయం నుండి వాహనమండపానికి వేంచేపు చేస్తారు. అక్కడ విశేష సమర్పణ చేపడతారు.సూర్యప్రభ వాహనం(ఉదయం 5.30 నుండి 8 గంటల వరకు)ఉదయం 5.30 గంటలకు సూర్యప్రభ వాహనసేవ మొదలవుతుంది. అక్కడినుండి ఆలయ వాయువ్య దిక్కుకు చేరుకోగానే సూర్యోదయాన భానుడి తొలికిరణాలు శ్రీ మలయప్పస్వామివారి పాదాలను స్పర్శిస్తాయి. ఈ ఘట్టం భక్తులకు కనువిందు చేస్తుంది. సూర్యుడు తేజోనిధి, సకల రోగ నివారకుడు. ప్రకృతికి చైతన్యప్రదాత. వర్షాలు, వాటి వల్ల పెరిగే చెట్లు, చంద్రుడు, అతని వల్ల పెరిగే సముద్రాలు మొదలైనవన్నీ సూర్యతేజం వల్లనే వెలుగొందుతున్నాయి. సూర్యప్రభ వాహనంపైన శ్రీనివాసుని దర్శనం వల్ల ఆరోగ్యం, విద్య, ఐశ్వర్యం, సంతానం వంటి ఫలాలు భక్తకోటికి సిద్ధిస్తాయి. చిన్నశేషవాహనం(ఉదయం 9 నుండి 10 గంటల వరకు)పురాణ ప్రాశస్త్యం ప్రకారం చిన్నశేషుడిని వాసుకిగా భావిస్తారు. శ్రీవైష్ణవ సంప్రదాయానుసారం భగవంతుడు శేషి, ప్రపంచం శేషభూతం. శేషవాహనం ఈ శేషిభావాన్ని సూచిస్తుంది. చిన్నశేష వాహనాన్ని దర్శిస్తే భక్తులకు కుండలినీయోగ సిద్ధిఫలం లభిస్తుందని ప్రశస్తి.గరుడ వాహనం(ఉదయం 11 నుండి 12 గంటల వరకు)శ్రీవారికి అత్యంత ప్రీతిపాత్రమైనది గరుడ వాహనం. పౌరాణిక నేపథ్యంలో 108 వైష్ణవ దివ్యదేశాలలోనూ గరుడసేవ అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది. దాస్య భక్తితో కొలిచే భక్తులకు తాను దాసుడినవుతానని గరుడవాహనం ద్వారా స్వామివారు తెలియజేస్తాడు. మానవులు జ్ఞానవైరాగ్య రూపాలైన రెక్కలతో విహరించే గరుడుని దర్శిస్తే సర్వపాపాలు తొలగుతాయని స్వామివారు భక్తకోటికి తెలియజెప్పుతున్నాడు.హనుమంత వాహనం(మధ్యాహ్నం 1 నుండి 2 గంటల వరకు) శేషాచలాధీశుడు రాముని అవతారంలో తన భక్తుడైన హనుమంతునిపై ఊరేగి భక్తులకు దర్శనమిస్తాడు. హనుమంతుడు భగవత్ భక్తులలో అగ్రగణ్యుడు. గురుశిష్యులైన శ్రీరామ హనుమంతులు తత్త్వవివేచన తెలిసిన మహనీయులు కావున ఈ ఇరువురినీ చూసిన వారికి వేదాలతత్త్వం ఒనగూరుతుంది.చక్రస్నానం (మధ్యాహ్నం 2 నుండి 3 గంటల వరకు)శ్రీవరాహస్వామివారి ఆలయం వద్ద గల స్వామిపుష్కరిణిలో చక్రస్నానం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా చక్రత్తాళ్వార్లకు పాలు, పెరుగు, నెయ్యి, తెనె, చందనంతో అర్చకులు అభిషేకం చేస్తారు. ఈ అభిషేక కైంకర్యాన్ని అందుకుని చక్రత్తాళ్వార్ ప్రసన్నుడవుతాడు. చక్రస్నానం సమయంలో అధికారులు, భక్తులందరూ పుష్కరిణిలో స్నానం చేసి యజ్ఞఫలాన్ని పొందుతారు.కల్పవృక్ష వాహనం(సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు)శ్రీమలయప్పస్వామివారు ఉభయదేవేరులతో కలిసి కల్పవృక్ష వాహనంపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. క్షీరసాగరమథనంలో ఉద్భవించిన విలువైన వస్తువుల్లో కల్పవృక్షం ఒకటి. కల్పవృక్షం నీడన చేరిన వారికి ఆకలిదప్పులుండవు. పూర్వజన్మస్మరణ కూడా కలుగుతుంది. ఇతర వృక్షాలు తాము కాచిన ఫలాలు మాత్రమే ప్రసాదిస్తాయి. అలాకాక కల్పవృక్షం కోరుకున్న ఫలాలన్నింటినీ ప్రసాదిస్తుంది. కల్పవృక్ష వాహన దర్శనం వల్ల కోరిన వరాలను శ్రీవారు అనుగ్రహిస్తారని భక్తుల విశ్వాసం.సర్వభూపాల వాహనం(సాయంత్రం 6 నుండి రాత్రి 7 గంటల వరకు)సర్వభూపాల అంటే విశ్వానికే రాజు అని అర్థం. అంటే శ్రీవారు సకల దిక్పాలకులకు రాజాధిరాజని భావం. తూర్పుదిక్కుకు ఇంద్రుడు, ఆగ్నేయానికి అగ్ని, దక్షిణానికి యముడు, నైరుతికి నిరృతి, పశ్చిమానికి వరుణుడు, వాయువ్యానికి వాయువు, ఉత్తరానికి కుబేరుడు, ఈశాన్యానికి పరమేశ్వరుడు అష్టదిక్పాలకులుగా విరాజిల్లుతున్నారు. వీరందరూ స్వామివారిని తమ భుజస్కంధాలపై, హృదయంలో ఉంచుకుని సేవిస్తారు. తద్వారా వారి పాలనలో ప్రజలు ధన్యులవుతారు అనే సందేశాన్ని స్వామివారు అందిస్తున్నారు.చంద్రప్రభ వాహనం(రాత్రి 8 నుండి 9 గంటల వరకు)చంద్రుడు శివునికి శిరోభూషణమైతే ఇక్కడ శ్రీహరికి వాహనంగా ఉండడం విశేషం. చంద్రోదయం కాగానే కలువలు వికసిస్తాయి. సాగరుడు ఉప్పొంగుతాడు. చంద్రప్రభ వాహనంపై స్వామిని చూడగానే భక్తుల మనసు ఉప్పొంగుతుంది. భక్తుల కళ్లు వికసిస్తాయి. భక్తుల హృదయాల నుండి అనందరసం స్రవిస్తుంది. ఆధ్యాత్మిక, ఆదిభౌతిక, ఆది దైవికమనే మూడు తాపాలను ఇది నివారిస్తుంది.

కరెంటు సరఫరా లేక ఎండుతున్న పంటలు - ఆందోళనలో రైతులు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : ఆరు గాలాలపాటు శ్రమించి పండిస్తున్న పంట చేతికి రాకుండా ఎండిపోతున్నదని రైతులు మనోవేదనకు గురవుతున్న సంఘటన మండలంలోని భవాని శంకరాపురం గ్రామంలో చోటు చేసుకుంటున్నది. గురువారం ఆ గ్రామస్తులు మాట్లాడుతూ. మూడు నెలల క్రితం కురిసిన భారీ వర్షాలకు పల్లమాల విద్యుత్ ఫీడర్ లో భాగంగా వ్యవసాయ విద్యుత్తు సరఫరా చేసే విద్యుత్ స్తంభం నేలకొరిగిపోగా లైన్లు కిందకు ఉండడంతో. వ్యవసాయ పనులు కేలుతున్న కూలీల్లో గిరిజన మహిళలకు విద్యుత్తు లైను తగిలి షాక్ గురై సంఘటన చోటు చేసుకున్నట్లు వివరించారు. సంబంధిత అధికారులు సమాచారం ఇవ్వడంతో విద్యుత్ లైన్లు తొలగించారు. తొలగించేరే గాని లైన్లు మరమ్మతులు చేయకపోవడంతో కరెంటు సరఫరా లేక పంటలు ఎండుతున్నాయి. నాలుగు రోజులైన విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో పిందే దశ పూత దశలో ఉన్న వేరుశనగ, కాయ దశలో ఉన్న మిరప పంట, ఎండిపోతున్నాయి, విద్యుత్తు లైన్లు మరమ్మతు చేయకపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులకు సమాచారం అందించగా పట్టించుకోవడంలేదని వారు వాపోతున్నారు. అధికారులు ఉన్నారా లేరా అన్న విషయం మండల ప్రజలకు తెలియటం లేదు, ఉన్నత స్థాయి అధికారికి ఫోన్ చేస్తే ఫోన్ తీసే స్థితిలో లేరు సమాచారం కోసం అధికారులుకు పలు పర్యాయాలు విన్నవించుకున్న నిమ్మక నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారు.వ్యవసాయ బోర్లకు విద్యుత్ సరఫరా లేక పంటలు ఎండిపోతున్నాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి తొలగించిన విద్యుత్ వైర్లు మరమ్మతులు చేయించి పంటలను కాపాడాలని కోరుతున్నారు.

భారత్ బంద్ ను విజయవంతం చేయండి

ఏఐటీయూసీ,సి ఐ టి యు సి నేతలు పిలుపు

విశాలాంధ్ర - పలమనేరు : కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఆలంబిస్తున్న రైతు కార్మిక వర్గం వ్యతిరేక విధానాన్ని నివసిస్తూ ఈనెల 16వ తేదీ చేపట్టే భారత్ బంద్ విజయవంతం చేయాలని ఏఐటీయూసీ, సిఐటియు నేతలు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా గురువారం పట్టణంలోని సి ఐ టి యు కార్యాలయం లో ఎఐటియుసి నియోజక వర్గ కార్యదర్శి మద్దెల సుబ్రహ్మణ్యం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్. నాగరాజు మాట్లాడుతూకేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా రైతు కర్షక కార్మిక వర్గం పిలుపుమేరకు ఫిబ్రవరి 16 వ తేదీన దేశవ్యాప్తంగా చేపట్టే పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయడానికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలన్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గిరిధర్ గుప్తా, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి భువనేశ్వరి,సుబ్రహ్మణ్యం లు మాట్లాడుతూ... కేంద్రంలో గత పది సంవత్సరాలుగా అధికారం లోఉన్న బిజెపి మోడీ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కడమే కాకుండా రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నదని తీవ్రంగా విమర్శించారు. రైతులకు సోమనాథ్ కమిటీ సిఫారసు మేరకు అన్ని పంటలకు సీ టు ప్లస్ ప్రకారం మద్దతు ధర చట్టం తేవాలి,కేరళ తరహాలో ఋణ ఉపశమనం చట్టాన్ని తేవాలి,లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, ఉపాధి హామీ పథకానికి కేంద్రం 2 లక్షల కోట్లు కేటాయిస్తూ 200 రోజులు పని కల్పించాలని, ఆహార భద్రత చట్టాన్ని పటిష్టం చేయాలి, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలి, భూమి హక్కుల 27/23 ను రద్దు చేయాలి ,చుక్కల భూములు, బంజర భూములకు పట్టాలు ఇవ్వాలి, పోలవరం ప్రాజెక్టుకు నిధులు నిర్వాసితులకు నష్టపరిహారం ఇవ్వాలి,కనీస వేతనం 26000 నిర్ణయించాలని, రోజు వేతనం 600 రూపాయలు పెంచాలని కడప ఉక్కు ను నిర్మించాలని, విద్యుత్ చట్టం సవరణలు బిల్లును ఉపసంహరించుకోవాలని, రైతులకు స్మార్ట్ మీటర్ రద్దు చేయాలి, ఆదివాసుల హక్కులను కాపాడాలి అటవీ హక్కుల చట్టం సవరణలు ఉపసంహరించుకోవాలి, కృష్ణా జలాల పంపిణీలు కాపాడాలి రాష్ట్ర హక్కులను కాపాడాలి తదితర సమస్యల భారత్ బంద్ ను జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో ధనలక్ష్మి,మునెమ్మ,తదితరులు పాల్గొన్నారు.

తాసిల్దారు నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా

సిపిఐ ఆధ్వర్యంలో20 న రిలే దీక్షలు

విశాలాంధ్ర - పలమనేరు : వి కోట మండలం కనుమనాయనపల్లి లోని 7 మంది దళితులకు గయ్యాల భూ సమస్య పట్ల వీ.కోట తాసిల్దారు నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా సిపిఐ ఆధ్వర్యంలో ఈ నెల 20 నుంచి రిలే దీక్షలు చేపడుతామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ నాగరాజు తెలిపారు. అందులో భాగంగా గురువారం నాయకులతో కలిసి పలమనేరు రెవిన్యూ డివిజనల్ అధికారి ఆర్డిఓ మనోజ్ రెడ్డి కి వినతి పత్రాన్ని సమర్పించారు .ఈ సందర్భంగా సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ నాగరాజు మాట్లాడుతూ....చిత్తూరు జిల్లా, వి కోట మండలం ,కోగాటం పంచాయితీ కనుమ నాయన పల్లి దళితవాడ గ్రామంలో 7మంది దళితులు ప్రభుత్వ గయ్యాల భూమికి సంబంధించిన సర్వే నంబర్ 507/3,లో 2.44 , 507/3 ఎలో2.36,509 /1 ఏ లో 2.5 సుమారు 6 ఎకరాల 85 సెంట్లు భూమి కలిగి ఉన్నది .ఆ భూమిని కనుమ నాయన పల్లి గ్రామానికి అతి సమీపంలో ఉన్నందున అర్హులైన ఏడు మంది దళితులు గత 2019 సంవత్సరం నుండి 2024 వరకు ఎమ్మార్వో గారికి 7 సార్లు,ఆర్డీవో గారికి 6 సార్లు, జిల్లా కలెక్టర్ గారికి. 4 సార్లు 2019 నుండి ఇప్పటివరకు 17 సార్లు కిందిస్థాయి ఎమ్మార్వో నుండి ఆర్డీవో ,జిల్లా కలెక్టర్ వరకు అర్జీలు సమర్పించుకోవడం జరిగిందన్నారు .జిల్లా కలెక్టర్ ,ఆర్డిఓ ,అధికారులు విచారించి న్యాయం చేయాలని ఆదేశించిన వి కోట మండలం తాసిల్దారు రాజకీయ నాయకులకు తొత్తులుగా వ్యవహరిస్తూ అర్హత లేకపోయిన, భూములు ఉన్నవారికి మేలు చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు అనుమానాన్ని వ్యక్తం చేశారు . .ఇప్పటికైనా పలమనేర్ రెవెన్యూ డివిజన్ అధికారి ఆర్టీవో ప్రస్తుతం అనుభవంలో ఉన్న, సాగులో ఉన్న దళితులు నగేష్, అమ్రేష్ ,హరికృష్ణ, లక్ష్మి ,ఆముద ,మణికంఠ, వెంకటేష్ లకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు వీ కోట మండల ,కొంగాటం పంచాయతీ కనుమ నాయన పల్లి దళితుల పట్ల గతంలోని తహసిల్దార్ ల వైఖరికి వ్యతిరేకంగా ఫిబ్రవరి 20 తారీఖున పలమూరు డివిజన్ పలమనేరు రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో దీక్షలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలమనేరు నియోజక వర్గం సిపిఐ కార్యదర్శి ఎం సుబ్రహ్మణ్యం ,పలమనేరు పట్టణ సిపిఐ కార్యదర్శి బి. మంజునాథ్ తో పాటు బాధితులు నాగేష్ ,అమ్రేష్ ,హరికృష్ణ మణికంఠ ,ఆముద , లక్ష్మి, వెంకటేష్ పాల్గొన్నారు

బోయకొండ గంగమ్మ వనం ప్రారంబించిన మంత్రి పెద్దిరెడ్డి

విశాలాంధ్ర -చౌడేపల్లి : చిత్తూరు జిల్లా లో ప్రముఖ పుణ్య క్షేత్రం గా విరాజిల్లుతున్న బోయకొండ గంగమ్మ ఆలయం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన బోయకొండ గంగమ్మ వనం ను రాష్ట్ర విద్యుత్, అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక, భూగర్భ గనుల శాఖ మంత్రి డా. పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి ప్రారంభించారు.గురువారం మంత్రి చిత్తూరు జిల్లా పర్యటనలో భాగంగా పుంగనూరు నియోజకవర్గం చౌడేపల్లి మండలంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానం అభివృద్ధిలో భాగంగా దర్శనానికై వచ్చే భక్తులకు మరింత ఆహ్లాదకర వాతావరణాన్ని, ఆధ్యాత్మిక శోభాను పెంపొందించడంలో భాగంగా అటవీ శాఖచే నూతనంగా ఏర్పాటు చేసిన బోయకొండ గంగమ్మ వనంను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో చిత్తూరు ఎంపి ఎన్.రెడ్డెప్ప, డి ఎఫ్ ఓ చైతన్య కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.వీరితో పాటు పికెఎం ఉడా ఛైర్మన్ వెంకట్ రెడ్డి యాదవ్, బోయకొండ గంగమ్మ దేవస్థానం పాలకమండలి ఛైర్మన్ నాగరాజ రెడ్డి,ఈఓ చంద్ర మౌళి ఎంపిడిఓ వెంకటేష్,చౌడేపల్లి,పుంగనూరు ఎంపిపి లు రామమూర్తి, భాస్కర్ రెడ్డి,రాష్ట్ర పాల ఏకిరీ కార్పొరేషన్ డైరెక్టర్ రమణ,వైకాపా మండల అధ్యక్షులు కూరపర్తి అంజిబాబు, సింగిల్ విండో చైర్మన్ రవి చంద్రారెడ్డి,ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కళ్యాణ్ భరత్,సర్పంచ్ భరత్ వరుణ్,బోయకొండ సభ్యులు పవన్ కుమార్,యం.పి.టి.సి శ్రీరాములు,యస్సి సెల్ అధ్యక్షులు గోవిందయ్య, అటవీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం స్వాధీనం

విశాలాంధ్ర - గంగవరం : మండలంలోని తిప్పిదొడ్డి క్రాస్ వద్ద గురువారం అక్రమ మద్యం పోలీలు స్వాదీనం చేసున్నట్లు తెలిపారు. సి. ఐ చిన్నగోవిందు ఆదేశాల తో ఎస్ఐ ప్రతాప్ రెడ్డి గంగ్రాజూవల్లి వద్ద వాహనాలు తనికీ చేస్తుండగా చప్పిడివల్లికి చెందిన శరవణ32 ద్విచక్ర వాహనంలో 960 తేట్రా పాకెట్లు తలిస్తూ పట్టుబడ్డాడు. ఇతని వద్ద ఉన్న మద్యం స్వాదీనం చేసుకొని కేసు నమోదు చేశారు. మద్యం విలువ రూపాయలు 40వేలు ఉన్నట్లు తెలిపారు.

యువతతోనే రాష్ట్ర భవిష్యత్తు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: యువతతోనే రాష్ట్ర భవిష్యత్తు సాధ్యమని టీడీపీ ఏపీ వారియర్స్ బృంద సభ్యులు అన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో గురువారం వారు విలేకరులతో మాట్లాడారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలన్నారు. ఓటు హక్కు నమోదు చేసుకున్న వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ప్రతి కొత్త ఓటరు రాష్ట్రంలో జరుగుతున్న విపత్కర పరిస్థల నుంచి బయటపడడానికి చంద్రబాబుకు ఓటు వేయాలని వారు కోరారు. నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభిరుద్ధి పథంలో నడిపించడానికి అహర్నిశలు శ్రమించే వ్యక్తి అన్నారు. తెలుగుదేశం, జనసేన ఉమ్మడి కూటమి గెలిస్తే 20 లక్షల ఉద్యోగాలు ఇస్తారని వారు చెప్పారు. అలాగే యువగళం నిధి కింద ఉద్యోగం వచ్చే వరకు నెలకు రూ.3వేలు ఇవ్వడానికి నారా లోకేష్ నిర్ణయం తీసుకున్నారని వారు తెలిపారు. అభివృద్ధి , సంక్షేమ పథకాల రూపకల్పన చేసారన్నారు. ప్రతి ఓటరు ఇది గుర్తించి శ్రీకాళహస్తిలో బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని...రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడును గెలిపించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటు తెలుగు యువత అధ్యక్షుడు అక్కింతల కృష్ణ యాదవ్, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కె.వి ప్రతాప్ రెడ్డి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గాలి కృష్ణవేణి, శ్రీకాళహస్తి నియోజకవర్గం టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు కోబాకు లక్ష్మణ్, ఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పాలవాయి హేమంత్, తెలుగు యువత నాగరాజు, తొట్టంబేడు మండలం యువత అధ్యక్షుడు పవన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

జనసేనలో రైతులు చేరిక

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం వాగవేడు, వాగవేడు హరిజనవాడకు చెందిన సుమారు 50 మంది రైతులు గురువారం జనసేన పార్టీలో చేరారు. జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వినుత కోటా వీరికి శ్రీకాళహస్తి పట్టణంలోని కేంద్ర పార్టీ కార్యాలయంలో కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ పై నమ్మకంతో పార్టీలో చేరుతున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు కావలి శివకుమార్, కార్యదర్శి ధనయ్య, పట్టణ ఇంచార్జి తోట గణేష్ తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో హెడ్ కానిస్టేబుల్ మృతి

విశాలాంధ్ర-తడ : తడ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ఇలియాస్ (56) బుధవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు పోలీసుల సమాచారం మేరకు తడ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్న ఇలియాస్ తడ తనిఖీ కేంద్రంలో మంగళవారం విధులు ముగించుకుని నాయుడు పేటలో ఉన్న అతని స్వగ్రామానికి వెళ్లాడని బుధవారం రాత్రి 8 గంతల ప్రాంతంలో చాతి లో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు నెల్లూరు లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా గుండెపోటుతో మృతి చెందాడని తెలిపారు తడ ఎస్ఐ జేపీ శ్రీనివాసులు రెడ్డి, తడ పోలీసులు మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ ఇలియాస్ కుటుంబ సభ్యులను పరామర్శించారు

ప్రాథమిక ఉన్నత పాఠశాలల్లో

స్కౌట్, గైడ్ యూనిట్ తప్పనిసరిగా ప్రారంభించాలి

జిల్లా కమిషనర్ ఎం.ఎం రెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: జిల్లాలోనిప్రాథమిక ఉన్నత పాఠశాలల్లో తప్పనిసరిగా స్కౌట్, గైడ్ యూనిట్ ప్రారంభించాలని జిల్లా కమిషనర్ ఎం.ఎం రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యనిర్వహణ కమిషనర్ కోటేశ్వరరావు, కార్యదర్శి ఎం. జయరాం అన్నారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ చీఫ్ కమీషనర్, డిఈఓ వి. శేఖర్ ఆదేశాల మేరకు తిరుపతి స్కౌట్స్ జిల్లా ఆధ్వర్యంలో శ్రీకాళహస్తిలోని బాబు అగ్రహారం పురపాలక ఉన్నత పాఠశాలలో బిగినర్స్ కోర్స్ నందు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కమీషనర్ ఎం.ఎం రెడ్డి, కార్యదర్శి జయరాం, ఎంఈఓ భువనేశ్వరి పాల్గొని ప్రసంగించారు. ఏర్పేడు, తొట్టంబేడు, శ్రీకాళహస్తి, బుచ్చినాయుడు కండ్రిగ , కేవీబీ.పురం, తడ మండలాలు నుండి విచ్చేసిన 230 మంది ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొని శిక్షణ తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ భువనేశ్వరి మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో స్కౌట్, గైడ్ యూనిట్ ప్రారంభించేందుకు ఉపాధ్యాయులు చొరవ చూపాలని, విద్యార్థులకు స్కౌట్, గైడ్ మొక్క ప్రాధాన్యత వివరించి, వారికి చక్కటి శిక్షణ ఇచ్చి, వారిని ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు తోడ్పాడాలని కోరారు. అనంతరం ఎం.ఎం రెడ్డి, జయరాం స్కౌట్, ప్రతిజ్ఞ, నియమ, నిబంధనలు, ఏకరీతి దుస్తులు, స్కౌట్స్ ప్రార్థన, జెండా గీతాలతో పాటు, శాఖ ను ప్రారంభించడము, శాఖ నిర్వహణ, జాతీయ, అంతర్జాతీయ, రాష్ట్ర, జిల్లా, స్థానిక కేంద్రాలతో అనుభందిత కావడం గురించి డిజిటలైజేషన్ ద్వారా తెలియజేశారు. పాఠశాలలో స్వచ్ఛందగా స్కౌట్స్ సేవలు, పర్యావరణ కాలుష్యము, చెట్లు నాటుటతో పాటు వాటి సంరక్షిత గురించి వివరంగా తెలియ చెప్పారు. ఈ కార్యక్రమంలో ముఖ్య శిక్షకులు జి.వెంకటేశ్వర్లు, జిల్లా హెడ్ క్వార్టర్ కమీషనర్ టి.రమేష్ బాబు, సహాయ కమీషనర్ పార్వతి, డిటిసి, సీ.సావిత్రి, జిల్లా సహాయ కార్యదర్శులు భాస్కరయ్య, విజయకుమార్, యువజన విభాగం ఛైర్మెన్ అజరుద్దీన్, విద్యాసాగర్, మహేంద్ర, ధనుష్, ట్రైనింగ్ కౌన్సిలర్లు సుబ్రహ్మణ్యం, మురళి, హెడ్ మాస్టర్ శ్రీదేవి, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జగనన్న చిత్రపటానికి పాలాభిషేకం

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ:- వైఎస్సార్ ఆసరా పథకం కింద ఏపీ సర్కారు నాలుగో విడత సొమ్ము జమ చేయనుంది. ఈ మేరకు రెండు వారాలు పాటు వేడుకలు నిర్వహించాలని సర్కారు నిర్ణయించింది. ఇందు లో భాగంగా పల్లమాల సచివాలయం పరిధిలో గురువారం సర్పంచ్ జొన్నలు వెంకట రమణమ్మ ఆధ్వర్యంలో మహిళలు జగనన్న చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు జొన్నల గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న 2019 సార్వత్రిక ఎన్నికల నాటికి పొదుపు సంఘాల పేరిట మహిళలకు బ్యాంకుల్లో ఉన్న అప్పు మొత్తాన్ని సర్కారే చెల్లిస్తున్న సంగతి తెలిసిందే. గత అసెంబ్లీ ఎన్నికల నాటికి పొదుపు సంఘాల మహిళల పేరిట బ్యాంకుల్లో జమ చేస్తామని మాట ఇచ్చారు మాట ప్రకారం మూడు విడతలు పూర్తి చేసి నాలుగో విడత జగనన్న డ్వాక్రా మహిళలకు ఆసరా కింద చివరకు అంత జమ చేసినందుకు సంతోషంతో మహిళలు జగనన్న పాలాభిషేకాలతో సంబరాలు జరుపుకోవడం జరుగుతుందన్నారు రెండోసారి జగనన్న ముఖ్యమంత్రి చేసుకోవాలని ఉద్దేశంతో సత్తి వేడు నియోజకవర్గం అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని ప్రణాళికతో గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దేవతా సంజీవయ్య వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఫిజియో థెరపీతోనే చిన్నారులకు నడక

విశాలాంధ్ర- కార్వేటి నగరం: కార్వేటి నగరంలోని భవిత కేంద్రంలో అంగ వైకల్యం చెందిన 15 మంది చిన్నారులకు ఫిజియోథెరపీ డాక్టర్ కిషోర్ఆధ్వర్యంలో చక్కగా జరుగుతుంది. ఈ సందర్భంగా కేంద్రంలో 15 మంది వికలాంగులు చిన్నారులు చదువుతుండగా అందులో నలుగురు విద్యార్థులుచక్కగా నడుస్తు న్నారు. దీంతో చిన్నారుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తపరుస్తున్నారు. వారానికి ఒకసారి ఎంఈఓ విజయ్ కుమార్ పర్యవేక్షిస్తూ ఉంటారు. వారానికి ఒకరోజు గురువారం మాత్రం ఫిజియోథెరపీ డాక్టర్ ఆధ్వర్యంలో జరుగుతుంది. మిగిలిన రోజుల్లో టీచర్ సింధుజ ఆధ్వర్యంలో వ్యాయామం చేయించడం ఆటపాటలతో జరుగుతుందన్నారు.

వైసిపి ప్రభుత్వం మెగా డీఎస్సి అంటూ మోసం

విశాలాంధ్ర - కార్వేటినగరం : వైసీపీ ప్రభుత్వం గత ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డి మెగా డీఎస్సీ ద్వారా 23 వేల టీచర్ పోస్టులు భర్తీ చేస్తామని పాదయాత్రలో హామీ ఇచ్చి చీర రెండు నెలలు ఎన్నికలు జరిగే సమయంలో 6వేల డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి యువతను మోసం చేసిందని డీఎస్సీ నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ థామస్ కు వినతిపత్రం అందించి టిడిపికి అండగా ఉంటామని టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ ఏర్పాటు చేయాలని తెలియజేశారు. దీంతో థామస్ తప్పక మెగా డీఎస్సీ ఏర్పాటు చేసి మిమ్మల్ని ఆదుకుంటామని యువతకు భరోసా ఇచ్చారు.

తుమ్మలగుంటలో రథసప్తమి వేడుకలకు సర్వం సిద్ధం

ఏడు వాహనాలపై ఊరేగనున్న కల్యాణ వెంకన్న
చక్రస్నానంకు సిద్ధమైన పుష్కరిణి
ప్రత్యేక పుష్పాలంకరణతో స్వామి వారి దర్శనం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంటలో ఈ నెల 16వ తేదీ శుక్రవారం రథ సప్తమి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించడానికి ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సర్వం సిద్ధం చేశారు. ఏడు వాహనాలపై విహరించే స్వామి వారి రథసప్తమి వేడుకలను మినీ బ్రహ్మోత్సవాలుగా పిలవడం పరిపాటి.సూర్య జయంతి పర్వదినాన శ్రీదేవి, భూదేవి సమేత మలయప్ప స్వామి వారు సప్త వాహనాలపై ఊరేగుతూ భక్తులను కటాక్షిస్తారు. ఇప్పటికే ఆలయంతో పాటు పుష్కరిణి పరిసరాలను శుభ్రం చేసిన ఆలయ సిబ్బంది ప్రత్యేక పుష్పాలతో గర్భాలయాన్ని ముస్తాబు చేశారు. శనివారం ఉదయం 5.30 గంటల నుంచే వాహన సేవలు ప్రారంభం అవుతుండటంతో అందుకు తగ్గ ఏర్పాట్లు అన్నీ పూర్తి చేశారు. వాహనసేవలు ఇలా..16 వ తేదీ శుక్రవారం ఉదయం 5.30 నుంచి 7.30 గంటల వరకు (సూర్యోదయం ఉదయం 6.45 గంటలకు)- సూర్యప్రభ వాహనం, ఉదయం 9 నుంచి 10 గంటల వరకు- చిన్నశేష వాహనం.11గంటల నుంచి 12 గంటల వరకు- గరుడ వాహనం,.మధ్యాహ్నం 1 గంటల నుంచి 2 గంటల వరకు- హనుమంత వాహనం.మధ్యాహ్నం 2 గంటలపైన - చక్రస్నానం.సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు- కల్పవృక్ష వాహనం. సాయంత్రం 6 గంటల నుంచి 7 గంటల వరకు- సర్వ భూపాల వాహనం.రాత్రి 8 నుంచి 9 గంటల వరకు- చంద్రప్రభ వాహనంపై స్వామి వారు ఊరేగుతారు. ఇలా సప్త వాహనాలపై ఒక్క రోజు బ్రహ్మోత్సవంగా పిలవడే రథసప్తమి వేడుకలను తిలకించేందుకు చుట్టు పక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో రానున్నడంతో అందుకు తగిన విధంగా భద్రతా ఏర్పాట్లు పూర్తి చేశారు.

తిరుమల నిత్యాన్నదానానికి కూరగాయల పంపిణీ



విశాలాంధ్ర - పలమనేరు : తిరుమల తిరుపతి దేవస్థానానికి రథ సప్తమి సందర్భంగా విచ్చేసే భక్తుల కొరకు అన్నదా నానికి ప్రసాద నైవేద్యానికి అవస రమైన కూరగాయలను పలమనేరు కాపుపల్లి రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో హోసూరు మార్కెట్ నుండి రంగనాథ బృందం 10 టన్నుల వివిధ రకాల కూరగాయలు రెండు టన్నుల కొత్తిమీర కరేపాకు తిరుమలకు టీటీడీ వారి వాహనంలో గురువారం తరలించారు ఈ కార్యక్రమంలో పలమనేరు పట్టణంలో చెందిన శ్రీవారి సేవకుల బృందం సోమశేఖర్ నాయుడు , బాబు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

రహదారులకు మహనీయుల పేర్లు పెట్టడం శుభకరం : టీటీడీ చైర్మెన్

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతిలోని రహదారులకు తిరుమల వేంకటేశ్వర స్వామి వారికి సేవలందించిన మహనీయుల పేర్లను పెట్టడం శుభకరమని టీటీడీ చైర్మెన్, తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర రెడ్డి అన్నారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదురుగా నూతనంగా నిర్మించిన అచ్యుత దేవరాయ మార్గాన్ని గురువారం టీటీడీ చైర్మెన్, తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర రెడ్డి ముఖ్య అతిథిగా, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అదితి సింగ్, డిప్యూటీ మేయర్లు భూమన అభినయ్ రెడ్డి, ముద్రనారాయణలు ప్రారంభించారు. ఈ సందర్భంగా భూమన కరుణాకర రెడ్డి మాట్లాడుతూ తిరుపతిలోని నూతన రహదారులకు మహనీయుల పేర్లను పెట్టడం వలన ఒక ఆధ్యాత్మిక వాతావరణం ప్రారంభమైందన్నారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వారికి అనేక విధములైన సేవలందించిన మహానుభావుల పేర్లతో నేడు రహదారులు వుండడం వలన ఆనాటి మహనీయుల గురించి నేటి తరానికి గుర్తు చేయడం అభినందనీయమన్నారు. చంద్రగిరి సంస్థానాన్ని పాలిస్తూ వెంకటేశ్వర స్వామి వారికి అనేక సేవలు చేసిన అచ్యుత దేవరాయల వారి పేరును నేడు ప్రారంభించిన ఈ నూతన రహదారికి పెట్టడం చాలా సంతోషకరమన్నారు. డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి మాట్లాడుతూ తిరుపతి నగరంలో అనేక సంవత్సరాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యలకు తెర దించుతూ 18 మాస్టర్ ప్లాన్ రోడ్లను తీసుకురావడం జరిగిందని, అభివృద్ధిలో భాగంగా నగరంలో అనేక ప్రాంతాల్లో ఇన్నర్ రోడ్లను, ఫ్రీ లెఫ్ట్ లను నిర్మించడం జరిగిందన్నారు. రానున్న కాలంలో తిరుపతి నగరం మరింత అభివృద్ధి సాదించేలా మునిసిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పనులను చేపట్టడం జరుగుతుందని భూమన అభినయ్ రెడ్డి తెలిపారు. మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అదితి సింగ్ మాట్లాడుతూ 51 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డు అచ్యుత దేవరాయల మార్గము అందుబాటులోకి రావడం వలన ఒక మంచి కనెక్టవిటి రహదారి ప్రజలకు ఉపయోగంలోకి వచ్చిందన్నారు. త్వరలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రామస్వామి వెంకటేశ్వర్లు, బస్వా గీత, స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు ఎస్.కె.బాబు, కార్పొరేటర్లు పునీత, నరేంద్రనాథ్, తిరుపతి మునిరామిరెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్ తిరుమాలిక మోహన్, మునిసిపల్ ఇంజనీర్ వెంకట్రామిరెడ్డి, డిఈ విజయకుమార్ రెడ్డి, నాయకులు కట్టా గోఫి యాదవ్, బస్వా బాలసుబ్రమణ్యం, దేవదానం, దినేష్ రాయల్, బాలిశెట్టి కిశోర్, తలారి రాజేంద్ర, సురేష్, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - పుంగనూరు: చిత్తూరు జిల్లా, పుంగనూరు మండలం సుగాలి మిట్ట పరిధిలోని ఏడు తండాల ఆధ్వర్యంలో సేవగాడ నందు బంజారాల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 285 జయంతి లిమహోత్సవం సంబరాలు అంగరంగ వైభవంగా జరిగినది.ఈ సందర్భంగా బంజారా నాయకులు మాట్లాడుతూ బంజారా ఆరాధ్య దైవం జయంతి ఫిబ్రవరి 15 ఉదయంలి 10 గంటలకు పుంగనూరు పట్టణం నందు సేవలాల్ మహారాజ్ చిత్రపటానికి పూజలు మరియు పాలాభిషేకం ఊరేగింపు మరియు సేవాగడ్‌లి నందు భోగ్ బండార మరియు అన్నదానలి కార్యక్రమం జరిగినది. కావున ప్రతి ఒక్క బంజారా కుటుంబాలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదహక్ కమిటీ అధ్యక్షులు మూడే ఈశ్వర్ నాయక్ ప్రధాన కార్యదర్శి మూడే రెడ్డి నాయక్ కోశాధికారి బాణావత్ రాజు నాయక్ మరియు కమిటీ సభ్యులు మనీ నాయక్ ,శంకర్ నాయక్, కృష్ణ నాయక్ ,ప్రభాకర్ నాయక్, శ్రీరాములు నాయక్ ,గణేష్ నాయక్ ,నాగనాయక్ ,మునీంద్ర నాయక్, శ్రీరాముల నాయక్ వాసు నాయక్ , రమణ నాయక్, ముని రామ్ నాయక్, దేశ నాయక్, హీరో నాయక్, దొరస్వామి నాయక్, మోహన్ నాయక్, వెంకటరమణ నాయక్, రెడ్డప్ప నాయక్, రమణ నాయక్, నాగరాజు నాయక్,బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీని ఆదరించండి

-బొజ్జల రిషితారెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని ఆ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డి విజ్ఞప్తి చేశారు. 'ఇంటింటికీ మీ బొజ్జల' కార్యక్రమంలో భాగంగా గురువారం ఆమె శ్రీకాళహస్తి మండలం తిమ్మవరం, అమ్మచెరువు, పాత గుంట, మంగళ గుంట గ్రామాల్లో పర్యటించారు. స్థానికులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. బొజ్జల రిషితారెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైసీపీ పాలనలో జరుగుతున్న అక్రమాలు, దౌర్జన్యాలు, భూ కబ్జాల గురించి ప్రజలకు వివరించారు. అదేవిధంగా టీడీపీ మినీ మేనిఫెస్టో గురించి ప్రజలకు తెలియచేశారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా ప్రజలు ప్రశాంతంగా జీవించాలన్నా వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. శ్రీకాళహస్తిలో తన భర్త బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు కామేష్ యాదవ్, క్లస్టర్ ఇంచార్జి రంగినేని చెంచయ్యనాయుడు, చెలికం పాపిరెడ్డి, తాటిపర్తి ఈశ్వరరెడ్డి, యూనిట్ ఇంచార్జి కృష్ణారెడ్డి, వెంకటరెడ్డి, గున్నయ్య, వెంకటకృష్ణయ్య, కిషోర్, వెంకటేష్ యాదవ్, రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా మహాకుంభాభిషేకం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయానికి అనుబంధంగా ఉన్న పలు ఆలయాల్లో గురువారం మహాకుంభాభిషేకం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఇందులో భాగంగా వేయిలింగాలకోనలోని మార్కండేయ తీర్థం శ్రీకాళహస్తి పట్టణంలోని దుర్గేశ్వర స్వామి ఆలయం... విస్తరణ శిక్షణ కేంద్రం వద్ద గల శివాలయం శ్రీకాళహస్తి మండలం ఊరందూరులో వెలసిన అన్నపూర్ణాదేవి సమేత నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో మహాకుంభాభిషేకం చేశారు. వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య ఈ పూజలు నిర్వహించారు. పలువురు భక్తులు ఈ పూజల్లో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి, ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, ఆలయ కార్యనిర్వహణాధికారి కేఎస్ రామారావు. ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

సచివాలయాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రేణిగుంట : ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి గుత్తివారి పల్లి, వెదళ్ళ చెరువు, గురవరాజు పల్లి, మరియు కరకంబాడి–2 గ్రామాలలో నూతన సచివాల భవనాలను మరియు వెల్నెస్ సెంటర్ను ప్రారంభించారు. రేణిగుంట మండలంలో పలు గ్రామాలలో నూతన సచివాలయ భవనాలను గురువారం ఆయన ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హరిప్రసాద్ రెడ్డి, జడ్పిటిసి సంధ్యారాణి, మండల కన్వీనర్ రమేష్, వైస్ ఎంపీపీ సుజాత, పన్నీరు కాలువ శ్రీధర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ గణేష్ రెడ్డి, సర్పంచ్ షహనాజ్ బి, రహీం, బాబ్జీ రెడ్డి, సుబ్బారెడ్డి, ఉప సర్పంచ్ ఇర్ఫాన్, సర్పంచ్ మంజుల తదితరులు పాల్గొన్నారు.

శ్రీవాణి ట్రస్టు ద్వారా నిర్మించిన ఆలయాల్లో సామాజిక తనిఖీ

- గ్రామాల్లో వెల్లివిరుస్తున్న ఆనందోత్సాహాలు

- టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి : టీటీడీ ఆధ్వర్యంలోని శ్రీ వేంకటేశ్వర ఆలయ నిర్మాణ ట్రస్టు(శ్రీవాణి) నిధులతో ఇటీవల కొన్ని జిల్లాల్లో నిర్మించిన ఆలయాల్లో సామాజిక తనిఖీ నిర్వహించామని, ఆయా గ్రామాల్లో ఆనందం వెల్లివిరుస్తోందని టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి తెలిపారు. తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనంలో గురువారం ఆలయాల నిర్మాణంపై ఈవో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ శ్రీవాణి ట్రస్టు ద్వారా సమరసత సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల మత్స్యకార, గిరిజన, వెనుకబడిన తరగతులు ఉన్న ప్రాంతాల్లో 320 ఆలయాల నిర్మాణం పూర్తయిందన్నారు. ఇందుకోసం దాదాపు రూ.26 కోట్లు వ్యయం చేసినట్లు చెప్పారు. భారత ప్రభుత్వంచే ఏర్పాటైన చట్టబద్ధమైన వ్యవస్థ ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియాలో నమోదైన ప్రముఖ చార్టెర్డ్ అకౌంటెంట్ సంస్థల ద్వారా సామాజిక తనిఖీ చేయించినట్టు తెలిపారు.ఈ సంస్థలు 50 ప్రశ్నలతో ప్రశ్నావళి రూపొందించి అన్ని ఆలయాల పరిసర ప్రాంతాల ప్రజల నుండి అభిప్రాయ సేకరణ చేపట్టాయన్నారు. ప్రజల అభిప్రాయాలను పరిశీలించగా, ఆలయాల నిర్మాణం వారికి ఆనందం కలిగించిందని, క్రమం తప్పకుండా ఆలయాలకు వెళ్లి పూజలు, భజనలు, ఉత్సవాలు నిర్వహిస్తూ హిందూ ధర్మ ప్రచారానికి దోహదపడుతున్నారని తెలిసిందని వివరించారు. ఆయా గ్రామాల్లో ఆలయాలు నిర్మించిన తర్వాత దివ్యానుభూతి కలిగిందని గ్రామస్తులు తమ అభిప్రాయాలను తెలియజేశారని చెప్పారు. ఆయా ప్రాంతాల్లో మతమార్పిడులు దాదాపుగా ఆగిపోయాయని స్పష్టమైందని తెలిపారు. ఆలయాల నిర్మాణం ద్వారా మత్స్యకార, గిరిజన, వెనకబడిన ప్రాంతాల్లో హిందూ ధర్మ ప్రచారం చేయడం టీటీడీ చరిత్రలో ఒక మైలురాయిగా నిలుస్తుందన్నారు.ఈ సమావేశంలో టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, ఎఫ్ఏసిఏఓ బాలాజి, డిఎల్వో వీర్రాజు, సీఏవో శేషశైలేంద్ర, ధార్మిక ప్రాజెక్టుల ప్రోగ్రాం అధికారి రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

గల్లా కుటుంబ సభ్యులను సన్మానించిన ఎస్సీవి నాయుడు

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : పూతలపట్టు మండలం తేటమిట్ట గ్రామంలో జరిగిన శ్రీ కొండండ రామస్వామి కళ్యాణోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న గల్లా కుటుంబ సభ్యులను శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్‌సివి నాయుడు ఘనంగా సత్కరించారు. పూతలపట్టు మండలం తేటమిట్ట గ్రామంలో నూతనంగా గల్లా కుటుంబం వారు స్వగ్రామంలో నిర్మించిన శ్రీ కొండండ రామస్వామి ఆలయాన్ని నిర్మించి కళ్యాణోత్సవం కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త గల్లా రాంచంద్రనాయుడు, మాజీ మంత్రి గల్లా అరుణ కుమారి, ప్రస్తుత గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరిని మర్యాద పూర్వకంగా శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్.సి.వి నాయుడు, తొట్టంబేడు మండలం పార్టీ అధ్యక్షులు గాలి మురలి నాయుడు, ఇతర టిడిపి నాయకులు కలిసి ఘనంగా సత్కరించారు. తిరుపతి పార్లమెంట్ ఉపాధ్యక్షులు ప్రకాష్ నాయుడు, మాజీ కౌన్సిలర్ ప్రసాద్ నాయుడు మాజీ మండల పార్టీ అధ్యక్షులు గోగినేని భాస్కర్ నాయుడు, మాజీ బోర్డు మెంబర్లు లోకనందం నాయుడు, నారాయణ యాదవ్, సత్రవాడ ప్రవీణ్, మాజీ సర్పంచ్ హరినాయుడు, మాజీ ఎంపీటీసీ సుబ్రహ్మణ్యం తదితర నాయకులు శ్రీ కొండండ రామ స్వామి కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు.

కపిలేశ్వర రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన చెవిరెడ్డి హర్షిత్

విశాలాంధ్ర - రామచంద్రాపురం : మండలంలోని గంగిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ కపిలేశ్వర రెడ్డి సతీమణి భారతి బుధవారం స్వగృహంలో కన్నుమూశారు విషయం తెలుసుకున్న చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి గ్రామానికి చేరుకుని భారతి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు ఆయన వెంట సర్పంచ్ పీలం భారతి,ఎంపిపి ఏవి బ్రహ్మానందం రెడ్డి జెడ్పీటీసీ సభ్యులు వల్లేటి ఢిల్లీ భానుకుమార్ రెడ్డి, డివిజనల్ అధ్యక్షులు పాలపర్తి బాబు యాదవ్, ముచ్చేలి భాస్కర్ రెడ్డి , భాస్కర్ రాయలు, మురళి కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

ఏర్పేడు మండలంలో పంటలను పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి జిల్లాలోని ఏర్పేడు మండలంలో పలు పొలాల్లో ఈ–క్రాప్ బుకింగ్ పంటలను క్షేత్ర స్థాయిలో జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీ శ సూపర్ చెక్ చేశారు.గురువారం తిరుపతి జిల్లాలోని ఏర్పేడు మండలం నాగంపల్లి, నచనేరి, అంజిమేడు గ్రామాలలో ఈ క్రాప్ బుకింగ్ నందు నమోదు అయిన పంటలను జిల్లా కలెక్టర్ ర్యాండంగా సూపర్ చెక్ చేసి పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ రైతులు తాము సాగు చేస్తున్న పంటల వివరాలను తమ పొలంలో యాప్ లో ఫోటో దిగి ఈ క్రాప్ లో నమోదు చేయించుకోవాలని రైతులకు సూచించారు. ఈ క్రాప్ లో పంటలను నమోదు చేసుకోవడం ద్వారా వర్షాలు, వరదల సమయంలో పంట నష్టాలు కలిగితే ప్రభుత్వం సాయం అందుతుందని వివరించారు. రైతులతో మాట్లాడుతూ వారు సాగుచేస్తున్న పంట వివరాలను, ఆర్.బి.కె ల సేవలు ఉపయోగించు కుంటున్నారా అని అడిగి తెలుసుకున్నారు. పిల్లి పెసలు కొరత ఉందని రైతులు తెలుపగా చర్యలు తీసుకుని తగినంత అందుబాటులో ఉండేలా చూస్తామని తెలిపారు.కలెక్టర్ వారి పర్యటనలో జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద రావు, సహాయ సంచాలకులు రమేష్ రెడ్డి, మండల అగ్రికల్చర్ అధికారి షణ్ముగం, ఆర్ఎస్ డి.టి సంతోష్, రైతులు తదితరులు ఉన్నారు.

తూతూ మంత్రంగా ప్రజాభిప్రాయ సేకరణ

గుట్టుచప్పుడు కాకుండా ప్రజాభిప్రాయ సేకరణలో మర్మమేంటి

యునైటెడ్ ఫోరం జాతీయ అధ్యక్షులుడేగా రవిరాఘవేంద్ర

విశాలాంధ్ర – గూడూరు : ఎటువంటి టముకు కానీ దండోరా కానీ వేయకుండా ప్రజాభిప్రాయ సేకరణ చేయడంలో ఆంతర్యం ఏమిటని ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీస్ వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు డేగా రవిరాఘవేంద్ర మైనింగ్ అధికారులు, నిర్వాహకులను ప్రశ్నించారు. గురువారం గూడూరు లోని యునైటెడ్ ఫోరం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ఈ మైన్ లో ముగ్గురు ప్రమాదానికి గురై మృతి చెందారన్నారు. శ్రీనివాస మైన్లో పార్టనర్ విజయ్ భాస్కర్ కి రావాల్సిన వాటా ఇవ్వకుండా ద్రోహం చేశారన్నారు. దళిత కులానికి చెందిన విజయ్ భాస్కర్ కి న్యాయం జరిగే వరకు, ఆల్ ఇండియా ఎస్సీ ఎస్ టీ, బీసీ మైనారిటీ యునై టెడ్ ఫోరమ్ విజయ్ భాస్కర్ కి అండగా ఉండి, పోరాడతా మన్నారు. అవసరం అయితే ధర్నా కూడా చేస్తామని అధికారులను హెచ్చరించారు.గూడూరు మండలం లోని తుంగపాలెం గ్రామం లోని శ్రీనివాస మైన్ గురించి ప్రజాభిప్రాయ సేకరణ తిరుపతి జిల్లా రెవిన్యూ అధికారి సమక్షంలో జరిగిందన్నారు. కానీ ఆ ప్రక్రియ మొత్తం తూతూ మంత్రంగా సాగిందన్నారు. వ్యవహారం మొత్తం డబ్బే ప్రధానంగా సాగిందన్నారు. శ్రీనివాస మైన గత భాగస్తుడు విజయ్ భాస్కర్ మాట్లాడుతూ 2013లో భోజిరెడ్డి, మరో ఏడుమంది కలిపి మొత్తం తొమ్మిది మంది భాగస్వామ్యంగా శ్రీని వాసమైన్ ని దాదాపు 6౪కోట్ల రూపాయలకు కొనుగోలు చేశామన్నారు. 1819-1లో 166 ఎకరాలలో శ్రీనివాస్ మైన్ కొనుగోలు చేశామన్నారు. అప్పటి నుండి అందరు కలిసి వ్యాపారం చేశామన్నారు. శ్రీనివాస మైన్ కు అనుమతులు ఇవ్వద్దని జిల్లా రెవిన్యూ అధికారికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ యునైటెడ్ ఫోరం జాతీయ ఉపాధ్యక్షులు వేగూరు విజయ్ కుమార్, ఫోరం సభ్యులు మాకాని వెంకటేశ్వర్లు, సభ్యులు పాల్గొన్నారు.

50 వైసీపీ కుటుంబాలు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర – గూడూరు : కోట మండలం తిమ్మానాయుడు పాలెం పంచాయతీ నుండి వైసీపీకి చెందిన 50 కుటుంబాలు మండల పార్టీ అధ్యక్షులు మద్దాలి సర్వోత్తమ రెడ్డి అధ్యక్షతన నాయకులు మారంరెడ్డి శ్రీధర్ రెడ్డి అధ్వర్యంలో తెలుగు దేశం పార్టీలో చేరారు. మాజీ శాసన సభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జ్ పాశిం సునీల్ కుమార్ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. గ్రామం నుండి వార్డు మెంబర్ నాగేల్ల గురునాధం, నాగేల్ల కోటేశ్వరరావు, తిరుమూరు ప్రతాప్, తిరుమూరు చంద్రయ్య, కంచి చెంచయ్య, మర్రి శ్రీనివాసులు, వాదనాల శ్రీనివాసులు, ఎర్రమతి నాగేశ్వర రావు, నెల్లిపూడి బాల సుబ్రహ్మణ్యం, తిరుములశెట్టి రమణయ్యతో పాటు వారి అనుచరులు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్, పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు, జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచు రామయ్య, కోట మండల నాయకులు పాదర్తి కోటేశ్వర రెడ్డి, షేక్ జలీల్ అహ్మద్, తీగల సురేష్ బాబు, కందల బాలకృష్ణ యాదవ్, సంసుద్దీన్, నౌషాద్, తిరుమూరు, మురళి, అనూక్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ఆత్మీయ సమావేశం ..

ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్

విశాలాంధ్ర – గూడూరు : గూడూరు మండలం చెన్నూరు గ్రామంలో వైసీపీ నాయకులతో ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ ఆత్మీయ సమావేశంలో రానున్న ఎన్నికలలో వైసీపికి భారీ మెజారిటీ చెన్నూరు పంచాయతీ నుంచి రావాలని కోరారు. అనంతరం ఆయన తిప్పవరప్పాడు, కందలి గ్రామాలలో పర్యటించి వైసీపీ నాయకులను కలిశారు. ఈ కార్యక్రమంలో మల్లు విజయ్ కుమార్ రెడ్డి, ఎంపీపీ గురవయ్య, చేవూరు విజయ్ మోహన్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, బాబు రెడ్డి, కొండూరు సునీల్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

43 మద్యం బాటిళ్ల పట్టివేత

విశాలాంధ్ర – గూడూరు : నెల్లూరు రైల్వే సీఐ భుజంగరావు సూచనల మేరకు, ఆర్పీఎఫ్ ఎస్ఐ కె. కొండప నాయుడు, గూడూర్ జీఆర్పీ సిబ్బందితో కలసి గూడూర్ రైల్వేస్టేషన్ చుట్టుప్రక్కల నేరాలు జరగకుండా ఎన్నికల సందర్భంగా ఎలాంటి అక్రమ మద్యం, నగదు రవాణాకుఅవకాశం లేకుండా ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో భాగంగా గురువారం ఉదయం గూడూర్ రైల్వే స్టేషన్ ప్లాట్ ఫామ్ 1 లో దక్షిణం చివరన అనుమానాస్పంగా ఉన్న పెద్దిరెడ్డి కృష్ణ వద్ద నుండి బెంగుళూరుకి చెందిన సిల్వర్ కప్ బ్రాంది లీటర్ బాటిల్ లు 39, 750 ఎంఎల్ బాటిల్ లు లభించాయి. దీంతో అతనిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి జైలుకు తరలించినట్లు తెలిపారు.

తిరుమల శ్రీవారి రథసప్తమికి భద్రతా ఏర్పాట్లు పూర్తి

తిరుమలలో విధులు, పాటించవలసిన నియమ నిబంధనలపై నిర్ధేశం

తిరుమల కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతర పర్యవేక్షణ ..జిల్లా ఎస్పీ మలిక గర్గ్

విశాలాంధ్ర- తిరుమల కల్చరల్:తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతి ఏటా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి రథసప్తమి వేడుకలను ఘనంగా నిర్వహిస్తారుఈ నేపథ్యంలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని బందోబస్తు విధులకు హాజరైన సిబ్బందికి జిల్లా శ్రీమతి మలిక గర్గ్ ఐపీఎస్ తిరుమల పోలీసు కాంప్లెక్స్ నందు బ్రీఫింగ్ చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మలిక గర్గ్ మాట్లాడుతూ శ్రీవారి రథసప్తమి వేడుకలు అత్యంత వైభవంగా జరగనున్న నేపథ్యంలో శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వారికి భద్రత కల్పించే బాధ్యత పోలీసుల మైన మనపై ఉందన్నారు. స్థానిక ప్రజలే కాకుండా సుదూర ప్రాంతాల నుండి సుమారు లక్షకు పైగా భక్తులు హాజరవుతారు తదనుగుణంగా 650 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.పోలీసు వారు క్రమశిక్షణతో దురుసుతనం లేకుండా విధులు నిర్వహించాలన్నారు భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని ఎలాంటి ఘటనలు లేకుండా చూసుకోవాలన్నారు సాధారణంగా ఈ ఉత్సవాన్ని బ్రహ్మోత్సవాలలో 9 రోజుల పాటు వాహన సేవలు ఎలా నిర్వహిస్తారో అదేవిధంగా రథసప్తమి నాడు మలయప్ప స్వామి వారు ఒకే రోజు 7 వాహనాల పై మాడ వీధుల్లో ఊరేగి భక్తులకు దర్శనం కనువిందు చేస్తారు గంట గంటకు వాహన సేవలు వున్నందున పోలీసు అధికారులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూసమిష్టిగా సేవలు అన్నియు అందిస్తామన్నారు.ఉదయం 5:30గంటలకు సూర్యప్రభ వాహనంతో ప్రారంభమయ్యే ఈ మహత్తరమైన వేడుకలలో గరుడ వాహనం మరియు చక్ర స్నానానికి భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. కావున దానికి అనుగుణంగా బందోబస్తు పోలీసు అధికారులుసిబ్బంది సిద్దంగా ఉండాలన్నారు. పోలీసులు భక్తులతో గౌరవంగా మర్యాదపూర్వకంగా మెలగి రథసప్తమి రోజున ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకొనే విధంగా చర్యలు చేపట్టామన్నారు.

తిరుమలకు వచ్చు భక్తులకు రక్షణ మరియు భద్రత కల్పించే బాధ్యత పోలీస్ వారిపై ఉంటుందికాబట్టి తిరుపతి – తిరుమల ను అనుసంధానించే రెండు ఘాట్ రోడ్లుతిరుమల పరిసర ప్రాంతాలలో జిల్లా సాయుధ దళం పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేస్తూజల్లెడ పట్టాలి ఏమైనా అనుమాస్పదంగా తారసపడితే వెంటనే పై అధికారులకు తెలియజేయాలన్నారు.చిన్నపిల్లలు తప్పిపోకుండా ఉండేందుకు పిల్లలకు తప్పనిసరిగా వారి తల్లిదండ్రుల వివరాలుఫోన్ నెంబర్లను తెలియజేసే జియో ట్యాగ్‌ను అమలు చేస్తున్నా ము.దయచేసి పిల్లల తల్లిదండ్రులు పోలీసులకు సహకరించి ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని భక్తులను కోరారుముఖ్యంగా భక్తులు తమ పిల్లలను వృద్దులను విలువైన ఆభరణాలను భద్రంగా జాగ్రత్తగా చూసుకొనిమలయప్ప స్వామి వారిని దర్శించుకుని క్షేమంగా తిరిగి వెళ్లాలని ఆకాంక్షించారు.తిరుపతి, తిరుమల యందు పోలీసు వారి సూచనల ప్రకారం ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ వాహనాలకు కేటాయించిన పార్కింగ్ ప్రాంతాల్లో మాత్రమే పార్కింగ్ చేసి పోలీసు శాఖకు, తోటి భక్తులకు సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేసారు. తిరుమలలో అన్ని పార్కింగ్ ప్రాంతాలు నిండిపోతే తిరుపతి లోనే పార్కింగ్ చేసే విధంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ భక్తులకు తెలియజేశారు.అదేవిధంగా ఇతర శాఖల అధికారులుసిబ్బంది పోలీసులకు సహకరించాలని పోలీసులే చొరవ తీసుకొని అన్ని శాఖల యంత్రాంగాన్ని సమన్వయపరచుకుంటూ రథసప్తమి వేడుకలను విజయవంతం చేయాలని దిశా నిర్దేశం చేశారు.అనంతరం జిల్లా ఎస్పి శ్రీమతి మలిక గర్గ్ ఐపిఎస్ ఈ రోజు శ్రీవారి వాహన మండపం మాడ వీధులుపుష్కరిణి, గేలరీలు ఎంట్రీ ఎగ్జిట్ గేట్లు, పార్కింగ్ ఏరియాలు, ఇన్నర్ అవుటర్ రింగ్ రోడ్డుల వద్ద పర్యటించి ఏర్పాట్లను పరిశీలిం చారు. పాటించవలసిన జాగ్రత్తలు, నిర్వర్తించవలసిన విధుల గురించి పోలీసు బందోబస్తులో ఉన్న అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు అత్యవసర సమయాలలో సమయస్ఫూర్తిగా వ్యవహరిస్తూ అంబులెన్స్ లకు ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశా లిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకట్రావు పరిపాలన, కులశేఖర్ శాంతి భద్రత, శ్రీమతి విమల కుమారి నేర విభాగం, రాజేంద్ర సెబ్, శివరామి రెడ్డి తిరుమల, డీఎస్పీ యస్బి భాస్కర్ రెడ్డి,తిరుమల డిఎస్పి శ్రీనివాసులు ఆచారి, టిటిడి విజిఓ, సిఐలు, జగన్మోహన్ రెడ్డి విజయకుమార్, సత్యనారాయణ, ఎస్ఐలు మరియు బందోబస్తు సిబ్బంది పాల్గొన్నారు.

నేటి బంద్ ను జయప్రదం చేయండి

విశాలాంధ్ర – తిరుపతి: పుత్తూరు పట్టణంలోని సిఐటియు ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్ నుంచి ఆటో ర్యాలీను సిఐటియు జిల్లా కార్యదర్శి వెంకటేష్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీస వేతనం 26,000 ఇవ్వాలని నాలుగు లేబర్ కోడ్ ను మరియు సవరణ బిల్లును రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు కరణ ఆపాలని, కాంట్రాక్టు విధానాన్ని రద్దుచేసి పెర్మనెంట్ చేయాలని అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర కల్పించాలని, ఉపాదాని పథకాన్ని బలోపేతం చేయాలన్నారు. ఇప్పటికే మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను పెద్ద పెద్ద కార్పొరేట్ శక్తులకు ఆదాని అంబానీ వారికి దార దత్తం చేయడం దారుణం అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పురుషోత్తం, ఏ విజయ్, రామలింగం, సురేష్, శివ, రాము తదితరుల పాల్గొన్నారు.

పుత్తూరులో రూ. 02.41 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు

విశాలాంధ్ర – తిరుపతి : నగరి నియోజకవర్గంలో రోజమ్మ మా ముస్లీంలకు అండగా ఉంటున్నారని హర్షం వ్యక్తం చేసిన ముస్లీంలు ఈ రాష్ట్రంలోనే కాదు ఈ దేశంలోనే మైనారిటీలను అక్కున చేర్చుకొని ఆదరిస్తున్న ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే అది మన ముఖ్యమంత్రి జగనన్న మాత్రమే నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనారిటీ అని గర్వంగా పిలిచే ఒకే ఒక్క ముఖ్యమంత్రి మన జగనన్నే మంత్రి ఆర్.కె.రోజా గతంలో చంద్రబాబు పాలనలో ముస్లింలకు ఏం జరిగింది ఈరోజు జగనన్న పాలనలో ఏం జరిగిందో ఒక్కసారి ప్రతీ ముస్లిం కుటుంబం పోల్చుకుంటే చాలు మైనారిటీల పక్షపాతి వన్ అండ్ ఓన్లీ జగనన్న అని ఎవ్వరికైనా అర్థమవుతుందని మంత్రి అన్నారు ఈ రాష్ట్ర చరిత్రలో నే కాదు దేశ చరిత్రలో ఎవ్వరికీ సాధ్యం కాని ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన ఘనత నాడు వైఎస్సార్ కే దక్కిందని గుర్తుచేశారు.నేడు అదే ముస్లింలను ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా ప్రోత్సహించి, వారిలోని పేదరికంనిర్మూలించడానికి కృషి చేస్తున్న నాయకుడు ఆ రాజన్న బిడ్డ మన రాయలసీమ ముద్దు బిడ్డ మన జగనన్న అని గర్వంగా చెప్పగలనని అన్నారు చంద్రబాబు కి మైనారిటీలంటే కక్ష మైనారిటీలంటే పగ! ముస్లింలపై దేశ ద్రోహం కేసులు పెట్టి అవమానించి, వేధించినమైనారిటీల ద్రోహి చంద్రబాబుఅనివిమర్శించారు చంద్రబాబు కేబినెట్ లోనాలుగున్నరేళ్లు మైనారిటీ మంత్రి కూడా లేడంటే మైనారిటీలంటే చంద్రబాబుకి ఎంత చులకనో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదని గుర్తు చేశారు కానీ ఈరోజు మన జగనన్న. ప్రమాణ స్వీకారం చేసిన మొదటి రోజు నుండి ఈరోజు వరకు ముస్లిం వర్గానికి చెందిన మన అంజాద్ బాషా మంత్రిని చేయడం కాదు ఏకంగా ఉప ముఖ్యమంత్రిని చేశారని అన్నారు ఈ దేశంలో ఇప్పుడు ఓ ముస్లిం వ్యక్తి ఉప ముఖ్యమంత్రి గా ఉన్నది ఒక్క మన రాష్ట్రంలోనే అది మన జగనన్న కేబినెట్ లోనే అని గర్వంగా చెప్పగలనని పేర్కొన్నారు అంతే కాదు ముస్లిం వర్గానికి చెందిన మహిళ జకియా ఖానుం రాజ్యంగబద్ధమైన శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ ను చేసిన ఘనత కూడా మన జగనన్నదే అని ఆమె కొనియాడారు ఎమ్మెల్యేలు గా నలుగురిని గెలిపించడమే కాదు, ముగ్గరు ముస్లింలకు ఎమ్మెల్సీలుగా కూడా అవకాశం ఇచ్చారు అందుకే వైఎస్సార్ పార్టీ మైనారిటీల పార్టీ, మన ముస్లింల పార్టీ అని గర్వంగా చెప్పగలనని అన్నారు మైనారిటీల్లో అత్యధికంగా పేదలుంటారు ఈరొజు ముస్లింలలో పేదరికం నిర్మూలించడానికి ఎలాంటి వివక్ష లేకుండా ప్రతీ సంక్షేమ పథకాన్ని మీ ఇంటికి తీసుకొచ్చి ఇస్తున్నాం ముస్లింలకు ఇంటికొచ్చి పథకాలిచ్చిన సీఎం కానీ పరిపాలన అందించిన సీఎం కానీ ఈ దేశంలో జగనన్న తప్ప ఇంకెవరైనా ఉన్నారా ధటీజ్ జగనన్న అని కొనియాడారు.ముస్లిం మహిళలకు అమ్మ ఒడి, చేయూత ఆసరా ఇళ్ల పట్టాలు పక్కా ఇళ్లు విద్యా దీవెన, వసతి దీవెన, సున్నా వడ్డీ రుణాలు ఇచ్చి జగనన్న ప్రతీ ముస్లిం కుటుంబంలోను పేదరింకాన్ని నిర్మూలించడానికి కృషి చేస్తున్నారన్నారు అంతేకాదు హజ్ యాత్రకు వెళ్లే ముస్లింలకు 80 వేలు ఆర్థిక సహాయం అందిస్తున్న ఒకే ఒక్క సీఎం మన జగనన్న అన్నారు.ఇమామ్‌లకు అందించే సహాయాన్ని రూ.5 వేలు నుండి 10 వేలకు పెంచిన సీఎం మన జగనన్న!వక్ఫ్ బోర్డు ముస్లిం మైనారిటీలకు సంబంధించిన స్థిర, చర ఆస్తులను రీసర్వే చేయించి వారి ఆస్తులు కాపాడే చర్యలు తీసుకున్న సీఎం మన జగనన్న మదర్సాలలో చదివే ముస్లిం పిల్లలకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేసింది మన జగనన్నే! అన్నారు మోడ్రన్ ఎడ్యుకేషన్ ఇస్తున్న మదర్సాలకు అమ్మ ఒడి విద్యా కానుక పథకాలు వర్తింప చేసింది కూడా మన జగనన్నే అని గుర్తుచేశారు వైయస్సార్ పెళ్లి కానుక, వైఎస్సార్ షాదీ తోఫా 2018 అక్టోబరు నుంచే చంద్రబాబు ఆపేశారు. కానీ ప్రతీ ముస్లిం ఆడబిడ్డ వివాహం కోసం వైఎస్సార్ షాదీ తోఫా అమలు చేసిన ఘనత మన సీఎం జగనన్నదే అని అన్నారు ఈసారి కూడా అసెంబ్లీ ఎన్నికల్లో ఏడుగురు మైనారిటీఅభ్యర్థులకుఈ రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఎమ్మెల్యే సీట్లు ప్రకటించిన ఘనత కూడా మన జగనన్నదే అందుకే ముస్లింలు ఎదగాలంటే వైఎస్సార్ కాంగ్రెస్ జెండా ఎదరాలి ముస్లింలలో పేదరికం పోవాలంటే జగనన్న గెలుపొందాలి ముస్లింలకు భద్రత కావాలంటే జగనన్న ముఖ్యమంత్రి కావాలి ముస్లింలకు ఆత్మగౌరవం దక్కాలంటే జగనన్నకు అండగా నిలవాలని కోరుకుంటున్నాను అని మంత్రి రోజమ్మ పేర్కొన్నారు కార్యక్రమంలో పుత్తూరు మున్సిపల్ కమిషనర్ కేఎల్ వి రెడ్డి మున్సిపల్ చైర్మన్ హరి వైస్ చైర్మన్ జయప్రకాష్ (చిట్టీ) పుత్తూరు సిఐ ఓబులేష్ సిఐలు ఎస్సైలు హెడ్ కానిస్టేబుల్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మైనార్టీ మహిళలు తదితరులు భారీగా పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశాం :మంత్రి పెద్దిరెడ్డి

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణం మరియు మండల పరిధిలో అభివృద్ధిలో భాగంగా పూర్తయిన పనులను గురువారం రోజున రాష్ట్ర మంత్రి వర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మండలం ఎంపీపీ భాస్కర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ హలీం భాషతో కలిసి ప్రారంభించడం జరిగింది ముందుగా మండల పరిధిలో నూతనంగా నిర్మించబడిన విద్యుత్తు సబ్ స్టేషన్లు ప్రారంభించారు. అదేవిధంగా పట్టణ పరిధిలో మున్సిపాలిటీ విద్యుత్ దీపాల కొరకు 6 కోట్లతో సమ్మర్ స్టోరేజ్ పైన నిర్మాణం చేపట్టిన సోలార్ ప్రాంతం ప్రారంభించారు. మసీదు హాలును ప్రారంభించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ఐదు సంవత్సరాల కాలంలో వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ప్రతి మండలంలో ఉన్న గ్రామాలను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ప్రజలకు అవసరమైన రోడ్లు రహదారులు విద్యుత్ సబ్స్టేషన్లు వాటర్ ప్లాంట్ లు రేషన్ కార్డులు నూతన పెన్షన్లు ఇలా అన్ని మంజూరు చేసి పనులు పూర్తిచేసి ప్రజలకు అంకితం చేయడం జరిగిందన్నారు ప్రజా సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా భావించి అన్ని విధాలుగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామన్నారు మరోసారి వైఎస్సార్ పార్టీకి అవకాశం ఇచ్చి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి కి అవకాశం కల్పిస్తే మరెన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టుకోవచ్చని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ హెూం అఫైర్స్ బృందం తిరుమల తిరుపతి పర్యటన

అధికారులు అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలి: కలెక్టర్ లక్ష్మీ శ

విశాలాంధ్ర - తిరుపతి : పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ హెూం అఫైర్స్ బృందం తిరుమల తిరుపతి పర్యటనకు విధులు కేటాయించబడిన అధికారులు అప్రమత్తంగా విధులను నిర్వర్తించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీ శ ఆదేశించారు. గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో జెసి శు భం బన్సల్, అదనపు ఎస్పీ కులశేఖర్ లతో కలిసి అధికారులతో సమీక్ష నిర్వహించి మాట్లాడుతూ ఈ నెల ఫిబ్రవరి 19 మరియు 20 వ తేదీలలో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ హెూం అఫైర్స్ బృందం రాజ్యసభ మరియు లోక్ సభ నుండి మొత్తం 30 మంది సభ్యుల బృందం తిరుమల తిరుపతి పర్యటనకు ఆన్ ది స్పాట్ విపత్తు నిర్వహణపై స్టడీ కొరకు రానున్న నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు ఉండాలని, విధులు కేటాయించబడిన అధికారులు అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కమిటీ బృందం ప్రముఖ పుణ్య క్షేత్రమైన తిరుమల శ్రీవారి ఆలయం ఆన్ ది స్పాట్ విపత్తు నిర్వహణపై స్టడీ చేయనున్నారని తెలిపారు. హెూం అఫైర్స్ పార్లమెంటరీ బృందం మన రాష్ట్రంలో మన జిల్లాకు విచ్చేస్తున్న నేపథ్యంలో మనం వారికి అతిథి మర్యాదలు ప్రోటోకాల్, తగినంత బందోబస్తు తదితర ఏర్పాటు ఉండాలని అన్నారు. ఈ పార్లమెంటరీ కమిటీ బృందానికి బ్రిజ్ లాల్, రాజ్యసభ ఎంపీ సారథ్యం వహించనున్నారు అని, ప్రతి సభ్యునికి ఒక లైజన్ అధికారిని నియమించడం జరిగిందని తెలిపారు. అలాగే జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి వారు టీటీడీ సిపిఆర్వో మరియు ఎస్వీబీసీ సమన్వయంతో స్టెనోగ్రఫర్ ఏర్పాటు ఆడియో వీడియో రికార్డింగ్ ఏర్పాట్లు చూడాలని ఆదేశించారు. టీటీడీ అధికారులు మాట్లాడుతూ పార్లమెంట్ బృందానికి ఈఓ ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామన్నారు. అదనపు ఎస్పీ పోలీస్ శాఖ వారు మాట్లాడుతూ తగినంత బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఎస్డిసి భాస్కర్ నాయుడు, రాంమోహన్, డిఎఫ్ఓ రమణయ్య, డిఎంహెచ్ఓ శ్రీహరి, జిల్లా పర్యాటక శాఖ అధికారి రూపెంద్ర నాథ్ రెడ్డి, జిల్లా రవాణా శాఖ అధికారి ఆది నారాయణ రెడ్డి, డిఐపిఆర్ఓ బాల కొండయ్య, టీటీడీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సీమకు నికరజలాలిచ్చే వారికే

మద్దతివ్వండి: సురేష్ బాబు

విశాలాంధ్ర - తిరుపతి ప్రెస్ క్లబ్ : దక్షిణాది రాష్ట్రాలంటేనే కేంద్రంలోని బిజెపికి చిన్న చూపు అని, అందులోనూ వెనుకబడిన రాయలసీమను అభివృద్ధి చేస్తామని మాటల్లో చెబుతారు తప్ప నిధులు ఇచ్చిన పాపాన పోలేదని ప్రత్యేక రాయలసీమ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కూరపాటి సురేష్ బాబు విమర్శించారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్రం రాయలసీమ పడ్డ చూపుతున్న సవతి ప్రేమకు అనంతపురం జిల్లా ప్రస్తుతం సగం ఎడారిగా మారిపోయిందని, రాయలసీమ ప్రాంతానికి కృష్ణా నికర జలాలు అందించే రాజకీయ పార్టీకే రాయలసీమ ప్రజలు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.దశాబ్దాల కాలంగా రాయలసీమ నుండి ప్రాతినిధ్యం వహించి ముఖ్యమంత్రిగా పనిచేసిన వారు కూడా రాయలసీమ ప్రాంతానికి న్యాయం చేయకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రతి ఏటా గోదావరి నీరు సముద్రం పాలవుతోందని, ఆ ప్రాంత వాసులకు ఆ నీటిని నిలుపుకొని వినియోగించే పరిస్థితిపై ప్రభుత్వ పెద్దలు ఏనాడు ఆలోచన చేయడం లేదన్నారు.ఏ రాజకీయ పార్టీ అయితే రాయలసీమకు కృష్ణ నికర జలాలను అందిస్తుందో ఆ పార్టీకే మద్దతిస్తామని ఐక్య నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నీరు లేక సరైన పని లేక నిరుద్యోగులు వలస బాటలు పడుతూ పక్క రాష్ట్రాలలో పొట్టపోసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సమితి నాయకులు అబ్దుల్ రఫీ, నరేష్, నాగరాజ రెడ్డి పాల్గొన్నారు.

17 న జాబ్ మేళా

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయంలో ఈనెల 17వ తేదీన జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి పద్మజ ఒక ప్రకటనలో తెలిపారు. ఎనిమిది ప్రముఖ కంపెనీలో ఉద్యోగాల భర్తీ కోసం ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎనిమిది ప్రముఖ కంపెనీల ప్రతినిధులు హాజరుకానున్నారని పేర్కొన్నారు. 10వ తరగతి ఐటిఐ డిగ్రీ పాసైన అభ్యర్థుల అర్హులని వయసు 18 సం. నుండి 35 సం. మధ్య ఉండవలెను.ఎంపికైన అభ్యర్లులకు నెలకు జీతం కనీసం రూ: 13,000నుండి గరిష్టం రూ: 19,000 వరకు ఇవ్వబడునని అర్హత మరియు ఆసక్తి కలిగిన అభ్యర్థులు 17 వ తేది ఉదయం 9.00 గం.లకు జిల్లా ఉపాధి కార్యాలయం, చిత్తూరు నందు నిర్వహించబోయే ఉద్యోగామేళాకు హాజరు కావలసిందిగా జిల్లా ఉపాది కార్యాలయం అధికారులు తెలిపారు.

మంత్రి పర్యటనను విజవంతం చేయండి

విశాలాంధ్ర- కార్వేటినగరం : మండల కేంద్రంలో నిర్వహించే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి పర్యటనను విజయ వంతం చేయాలని ఎంపీపీ లతబాలాజీ తెలిపారు. గురవారం ఎంపీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో ఏయేపీ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజల మధ్య వారధిగా ఉంటూ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటికి రమేస్తున లబ్దిదారులకు మన్ననలను అందుకుంటున్న వలంటీర్లను మద్యాహ్నం 2 గంటలకు. ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో మంత్రి చేతుల మీదుగా శుక్రవారం ఘనంగా సత్కరించడం జరుగుతుందనానడు అలాగే అంగన్ వాడీ సిబ్బంది ఇపీడీఎస్ సిబ్బం మంత్రిని ఈ సమావేశంలో సన్మానించకం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం బహేరం సమావేశాన్ని ఉద్దేశించి మంత్రి ప్రకలిగింస్తారని తెలిపారు. మండలంలోని వైఎస్సా కుటుంబ సభ్యులు, అభిమానులు ప్రతి నాయకులు కార్యకర్తలు అత్యధికంగా తరలివచ్చి సమావేశాన్ని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు.

హమాలీ కార్మికులకు

సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి: ఏఐటీయూసి

ఎమ్మెల్యే భూమనను కలిసి వినతి పత్రం ఇచ్చిన నాయకులు

విశాలాంధ్ర - తిరుపతి : ఏఐట యూసీ ఆధ్వర్యంలో హమాలీ కార్మిక సంఘం రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా ఈనెల 12వ తేదీన అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈనెల 15 నుండి మూడు రోజుల పాటు రాష్ట్రంలో ఉన్న అందరూ శాసనసభ్యులను కలిసి సంక్షేమ బోర్డు ఏర్పాటుకు ప్రభుత్వం ప్రయత్నం చేయాలని శాసనసభ్యులకు వినతి పత్రాలు ఇవ్వాలని రాష్ట్ర సమితి నిర్ణయం చేసింది. అందులో భాగంగా తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర్ రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించినట్లు హమాలి యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్ డి రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి, హమాలి యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్‌డి రవి, సిపిఐ నగర కార్యదర్శి విశ్వనాథం, హమాలీ యూనియన్ జిల్లా కార్యదర్శి ఏ బాబులు మాట్లాడుతూదేశంలో వ్యవసాయ రంగం భవన నిర్మాణ కార్మిక రంగం తరువాత అతి పెద్దరంగం హమాలీ యూనియన్ అని రాష్ట్రంలో లక్షలాది మంది హమాలీ కార్మికులు ఈ వృత్తినే నమ్ముకుని జీవనం సాగిస్తున్నారని వారి సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చాలా శోచనీయమన్నారు. ప్రస్తుతం హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలకు సన్నద్ధమవుతుందని అందులో భాగంగానే దప దపాల కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని సంక్షేమ చట్టం రావడం ద్వారా హమాలీ కార్మికులకు 45 సంవత్సరాలకు పెన్షన్ సదుపాయం ఉంటుంది కుటుంబంలో ఉండే పిల్లల పెళ్లిళ్లకు చదువులకు ప్రసవాలకు సహాయం అందుతుంది. కేరళ సంక్షేమం తరహాలో హమాలి కార్మికులకు సంక్షేమ ఫలాలు అందేలా ఏఐటియుసి ప్రయత్నం చేస్తుందని అందుకు హమాలీ కార్మికుల పెద్ద ఎత్తున కదలి పోరాటాలకు సిద్ధపడాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్ నాగరాజు, పద్మనాభ రెడ్డి, సెందిల్, రమణయ్య, శ్రీనివాసులు, మునికృష్ణ, కే నాగరాజ్ ,గణేష్, పార్థసారథి, సాంబయ్య, జనార్ధన్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

అవినీతి రహిత పాలన రావాలి

-దగ్గుపాటి పురంధేశ్వరి

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి: రాష్ట్రంలో అవినీతి రహిత పాలన రావాలని కోరుకుం టున్నట్లు బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. రేణిగుంట విమానాశ్రయం నుంచి రోడ్డు మార్గాన ఆమె గురువారం కారులో నెల్లూరుకు వెళు తూ శ్రీకాళహస్తి పట్టణ శివారులోని ఏపీసీడ్స్ కూడలి వద్ద కొద్దిసేపు ఆగారు. ఈ సందర్భంగా ఆమె నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. టీడీపీ జనసేనతో పొత్తు పార్టీ అధిష్టాన వర్గం నిర్ణయిస్తుందన్నారు. ఆ ప్రకారం రాష్ట్ర కమిటీ పని చేయాల్సి ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలో అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలు పెరిగిపోయాయని ఆరోపించారు. అవినీతి లేని సమాజం కోసం పార్టీ పనిచేస్తున్నదన్నారు. అధినాయకత్వం ఆదేశాల మేరకు పార్టీ నిర్మాణం జరుగుతున్నదని తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ చంద్రప్ప, రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, స్థానిక పార్టీ నాయకులు రమేష్ బాబు, సుబ్రహ్మణ్యం రెడ్డి, శైలజ, గోపాల్, మోహన్ రావు, జీవీ అమరనాథ్ తదితరులు ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు.

ముక్కంటి ఆలయ ఈవోగా నాగేశ్వరరావు బాధ్యతలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ కార్యనిర్వహణాధికారిగా ఎస్వీ నాగేశ్వరరావు గురువారం బాధ్యతలు స్వీకరిం చారు. ఎన్టీఆర్ జిల్లాలో డీఆర్వోగా పని చేస్తున్న నాగేశ్వరరావును ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ముక్కంటి ఆలయ ఈవోగా బదిలీ చేసిన సంగతి తెలిసిందే. ఇక్కడ ఇన్ ఛార్జిగా పని చేస్తున్న కేఎస్ రామారావు నుంచి నాగేశ్వరరావు బాధ్యతలు తీసుకున్నారు. కాగా నాగేశ్వరరావుకు ఆలయ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్ల దర్శనానంతరం ఆయన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆలయ అధికారులతో సమావేశమై పరిచయం చేసుకున్నారు.

అకస్మికంగా పోలీసు స్టేషన్ తనిఖీ చేసిన డిఎస్పీ

విశాలాంధ్ర - చిత్తూరు : నూతనంగా కుప్పం డీఎస్పీగా బదిలీపై నియమితులైన శ్రీనాథ్ గురువారం పోలీస్ స్టేషన్ ను అకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఎస్ ఐ శివకుమార్ కు పలు సలహాలు సూచనలు చేశారు అనంతరం పెండింగ్ లో ఉన్న కేసుల గురించి మరియు అరెస్టు కేసులను సమీక్షించారు అదేవిధంగా అక్రమ రవాణాలు అరికట్టేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఎస్ ఐ ని ఆదేశించారు కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు సిబ్బంది పాల్గొన్నారు.